



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 08 | సంచిక : 273 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 14 జూన్ 2025 | పేజీలు: 12 | వెల: 2/-


## అందుకే నాకు మంటలు అంటుకోలేదు

- విమాన ప్రమాద మృత్యుంజయుడు విశ్వాస్
- "నేను విమానం నుంచి దూకలేదు
- టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది
- నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా



## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు

- థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్
- థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో అత్యవసర ల్యాండింగ్
- విమానంలో 156 మంది ప్రయాణికులు సురక్షితం
- బాంబు బెదిరింపు నోటు లభ్యం, దర్యాప్తు కొనసాగింపు
- విమానంలో పేలుడు పదార్థాలు లేవని ప్రాథమిక నిర్ధారణ



## మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్

- ఇరాన్‌పై దాడి పరిస్థితులను వివరించిన ఇజ్రాయెల్ ప్రధాని
- ఇరాన్‌పై దాడుల అనంతరం ప్రధాని మోదీతో మాట్లాడిన నెతన్యాహు
- 'ఆపరేషన్ రైజింగ్ లయన్' లక్ష్యాలను వివరించిన ఇజ్రాయెల్ ప్రధాని
- ఇరాన్ అణు కార్యక్రమం ముప్పు గురించి మోదీకి వెల్లడి





### ఎయిరిండియా పెను విషాదం..
## డీజీసీఏ కీలక నిర్ణయం

- తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలి
- ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలి

### ఈ నెల 23 నుంచి ఇంటింటికీ
# తొలి అడుగు



- టీడీపీ శ్రేణులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- త్వరగా పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటుకు ఆదేశం
- జూలైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణ శిబిరాలు
- వచ్చే వారమే 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభం
- 'తల్లికి వందనం' నిధులు విడుదల, తల్లిదండ్రుల హర్షం
- రేపు లక్ష చోట్ల అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక కార్యక్రమాలు

**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ నెల 23వ తేదీ నుంచి నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో ఇంటింటికీ విజయయాత్ర నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ యాత్ర ద్వారా... ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ విజయయాత్రలో నాయకుల నుంచి కార్యకర్తల వరకు - మిగతా3లో



### పేర్ని నాని పాపం పండింది..
## ఇక వదిలేది లేదు

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ఐదేళ్లు ప్రజలను పీక్కుతిని నేడు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు
- పేదలపై ప్రేముంటే 6,400 టిడ్కో ఇళ్లు ఎందుకు ఇవ్వలేదు

**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

వైకాపా నేత పేర్ని నాని పాపం పండిందని.. ఇక వదిలేది లేదని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఐదేళ్లు ప్రజలను పీక్కుతిని నేడు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండి పడ్డారు. 2023లో బదిలీ అయిన తహశీల్దార్ 2024లో పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పేదలపై ప్రేముంటే 6,400 టిడ్కో ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సీఆర్‌జెడ్ భూముల్లో పట్టాలివ్వడాన్ని కోర్టులే తప్పుబట్టాయని గుర్తు చేశారు. 2006లో బందరు పోర్టుని అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారని - మిగతా3లో



### పరిస్థితి చేయిదాటకముందే
## ఒప్పందానికి రండి..

- దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదు
- తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నాం
- ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు

## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం

- సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది
- బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం"
- రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ



9లో

### వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్
## పనితీరు అద్భుతం



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది.
- ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు
- పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది
- మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు

**విశ్వం వాయిస్ న్యూస్ గుంటూరు**

తమ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయిస్తున్న కేసుల విషయంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తోందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ప్రశంసించారు. శుక్రవారం గుంటూరులో జిల్లా వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సు నిర్వహించారు. ఇందులో అంబటి రాంబాబు, పోతిన మహేష్, - మిగతా3లో

## ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు

- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు
- రేపు చాలా ప్రాంతాల్లో మేఘావృతం, పిడుగులతో వానలు
- కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు
- మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన

2లో





## రైల్వే జోన్, స్టేషన్‌కు మహర్దశ

- విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి
- స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి.

2లో

### 'సుప్రీం తీర్పు'..
## చంద్రబాబుకు చెంపపెట్టు

- నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధిచెప్పింది
- ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.
- ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో మీడియాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు
- చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు
- వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు.

2లో



# ఈ నెల 23 నుంచి ఇంటింటికీ 'తొలి అడుగు'

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ పాల్గొని, ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రచారం చేయడంలో పోటీపడాలని ముఖ్యమంత్రి కోరారు. "మొదటి ఏడాది మనం ఏం చేశామో చెప్పడంతో పాటు, ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలి. మనం సాధిస్తున్న విజయాలు చూసి తట్టుకోలేకనే వారు మహిళలను అవమానించడం, దాడులకు దిగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని చంద్రబాబు అన్నారు. మహానాడు విజయవంతమైందని విశ్రాంతి తీసుకోవద్దని, పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి కమిటీలలో సముచిత స్థానం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. 'కుటుంబ సాధికార సారథి'లో చురుగ్గా ఉన్నవారికే పార్టీలో పదవులు లభిస్తాయని, కార్యకర్తలు నిత్యం చైతన్యవంతంగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

**'సంక్షేమ పథకాల జోరు, ఆర్థిక క్రమశిక్షణ'**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశామని, ఎంతమంది పిల్లలున్నా ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరేలా నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. "మొత్తం 67.27 లక్షల మంది విద్యార్థులకు గాను, తల్లుల ఖాతాల్లోకి రూ.13,000 చొప్పున, పాఠశాలల అభివృద్ధికి రూ.2,000 చొప్పున జమ చేస్తున్నాం. ఈ పథకం కింద రూ.8,747 కోట్లు కేటాయించాం. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసి రూ.5,540 కోట్లు ఖర్చు చేస్తే, మనం అదనంగా 25 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తూ, ఏటా రూ.3,205 కోట్లు ఎక్కువగా ఖర్చు చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. నలుగురు పిల్లలు ఉన్న తల్లికి రూ.52,000 అందుతాయని, ఇంత పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నా కొందరు బుద్ధి, జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 20వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద ఏటా రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్ల ద్వారా ఇప్పటికే 4 కోట్ల భోజనాలు సరఫరా చేశామని గుర్తుచేశారు.

**యోగా దినోత్సవానికి భారీ ఏర్పాట్లు, పార్టీ కార్యకర్తలకు శిక్షణ**

రాష్ట్రంలో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహించనున్నామని సీఎం తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొనేలా లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. "యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణమే మన లక్ష్యం. రేపు (శనివారం) లక్ష చోట్ల యోగా దినోత్సవ సన్నాహక కార్యక్రమాలు జరుగుతాయి" అని వెల్లడించారు. జూలై నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, కార్యకర్తలను సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని, ఎమ్మెల్యేలు కూడా ప్రతిరోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించి, ప్రజలతో మమేకమవ్వాలని సూచించారు.

# వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ పనితీరు అద్భుతం'

-మొదటిపేజీ తరువాయి

మాజీ ఎంపీ మాదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు ఏడు నియోజకవర్గాల నుంచి న్యాయవాదులు భారీ స్థాయిలో తరలివచ్చారు. దీనిలోభాగంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ' కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది. ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు. పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా న్యాయపోరాటం చేస్తుంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు లీగల్ సెల్ అండగా ఉండి మేమున్నాము అనే భరోసా కల్పిస్తోంది. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుంది వారికి అభినందనలు' అని పేర్కొన్నారు. రాష్ట్రంలో హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం పథకం ప్రకారమే



అక్రమ కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల న్యాయపోరాటం అద్భుతం' అని కొనియాడారు.

గుంటూరు జిల్లాలో లీగల్ సెల్ మీటింగ్

ఇవి పథకం ప్రకారం చేసే దాడులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తోంది. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. సోషల్ మీడియా వారి పైన కూడా ఒక్కొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు పెట్టి రాష్ట్రమంతా తిప్పారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరానికి పాల్పడుతోంది. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వైఎస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కాపాడుకుంటుంది. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరినీ పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుంది' అని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు.

**అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టారు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టిందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేశారు. చాలామంది కార్యకర్తలు ఊర్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. అప్పుడప్పుడు వాళ్లు తిరిగి ఫంక్షన్లకు వచ్చిన వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు. లీగల్ సెల్ .. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటుంది.. రక్షిస్తుంది. కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుంది' అని ఆయన తెలిపారు.

# రైల్వే జోన్, స్టేషన్‌కు మహర్దశ

**విశాఖపట్టణం :** విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్‌ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్‌ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్‌ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి



ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

## మోదీకి నెతన్యాహు ఫోన్ కాల్

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్‌కు చెందిన అణు, సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ దాడులు నిర్వహించిన అనంతరం ఈ సంభాషణ జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్య లక్ష్యాలను, ఇరాన్ అణు కార్యక్రమం నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నెతన్యాహు వివరించారు. నెతన్యాహు తనకు ఫోన్ చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం 'ఆపరేషన్ రైజింగ్ లయన్'తో మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ సైన్యం ఇరాన్‌లోని కీలక అణు, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) చీఫ్ హుస్సేన్ సలామీతో సహా పలువురు సీనియర్ కమాండర్లు మరణించినట్లు సమాచారం. నాటాంజ్ అణు ఇంధన శుద్ధి కర్మాగారంతో పాటు పలు అణు సంబంధిత కేంద్రాలు ధ్వంసమయ్యాయని తెలుస్తోంది.

**ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ ఆందోళన**

ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ సుమారు 100 డ్రోన్లను ఇజ్రాయెల్ భూభాగం వైపు ప్రయోగించింది. అయితే వీటిలో చాలా వరకు డ్రోన్లను తమ రక్షణ దళాలు అడ్డుకుని కూల్చివేశాయని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది. ఈ పరిణామాలు అంతర్జాతీయ సమాజంలో తీవ్ర ఆందోళనకు దారితీశాయి.

**నెతన్యాహు దౌత్య ప్రయత్నాలు**

దాడులు ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు పలువురు ప్రపంచ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఇప్పటికే జర్మన్ ఛాన్సలర్, ఫ్రెంచ్ అధ్యక్షుడితో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌లతో కూడా త్వరలో మాట్లాడనున్నారు. "ఇరాన్ నుంచి ఎదురవుతున్న వినాశకర ముప్పు నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ అవసరాలను ఈ నాయకులు అర్థం చేసుకున్నారు" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వారితో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తామని నెతన్యాహు తెలిపినట్లు ఆ ప్రకటన వివరించింది.

**రాజకీయ పరిణామాలు, అమెరికా వైఖరి**

ఈ ఘర్షణల దౌత్యపరమైన పరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్ చర్యలకు అమెరికా మద్దతు ఇస్తోందని ఆరోపిస్తూ ఇరాన్ అధికారికంగా అమెరికాతో అణు చర్చల నుంచి వైదొలగింది. మరోవైపు ఐక్యరాజ్యసమితి, చైనా, యూరోపియన్ యూనియన్ వంటి ప్రపంచ శక్తులు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని పిలుపునిచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడుల్లో వాషింగ్టన్ ప్రత్యక్ష ప్రమేయం లేదని చెబుతూనే ఇజ్రాయెల్ చర్యను ప్రశంసించారు. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే తదుపరి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన టెహరాన్‌ను హెచ్చరించారు.

## ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వర్ష సూచన వెలువరిం చింది. ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావం కారణంగా వాతావరణంలో మా ర్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది. దీని ఫలితంగా, శనివారం (రేపు) రాష్ట్రవ్యా ప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కూడా నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఏపీఎస్‌డీఎంఏ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... ద్రోణి ప్రభావం వలన రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలబడరాదని ఆయన సూచించారు.

## తల్లికి వందనంపై వైసీపీ తప్పుడు ప్రచారం మానాలి. లేదంటే..: లోకేష్

-మొదటిపేజీ తరువాయి

'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు. అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు.

గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలై%శీ%ది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.

## పేర్ని నాని పాపం పండింది.. ఇక వదిలేది లేదు

-మొదటిపేజీ తరువాయి

ధ్వజమెత్తారు. "నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. తప్పు చేసినవారిని చట్టం వదిలిపెట్టదు. తప్పు చేసి బురద జల్లే ప్రయత్నం చేయటం సిగ్గుచేటు. 8000 బియ్యం బస్తాలు బొక్కి బుకాయించడం హేయం. ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూమి కొనుగోలు చేయించి కమీషన్లు దండుకున్నారు. మెడికల్ కాలేజీ భూ కొనుగోలులో రూ.8కోట్ల అక్రమాలు జరిగాయని కాగ్ నివేదిక ఇచ్చింది. ప్రజల పోరాటంతో బందరు పోర్టును సాధించుకున్నాం. గత ఐదేళ్లలో బందరు పోర్టుని ఎందుకు పూర్తి చేయలేదు. 2026 నాటికి పోర్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుంది. బందరుని పర్యాటకం, క్రీడా కేంద్రంగా మార్చేలా చర్యలు తీసుకుంటుంది" అని కొల్లు రవీంద్ర అన్నారు.

## షర్మిళకు సొంత పార్టీలోనే సెగ?

-మొదటిపేజీ తరువాయి

అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారువిడుదల చేసిన మార్గదర్శకాలివే అంతంత మాత్రంగా ఉన్న... ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.. ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నించకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

## 'సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

**తాడేపల్లి:** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావుకు భారీ ఊరట లభించింది. ఆయన్ని తక్షణమే విడుదల చేయాలంటూ శుక్రవారం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అత్యున్నత న్యాయ స్థానం తీర్పుపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. సుప్రీం తీర్పు చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు.

## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు..

థాయ్‌లాండ్‌లోని ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ఈరోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. విమానంలో బాంబు ఉందన్న బెదిరింపు రావడంతో అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెనక్కి మళ్లించి ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారు. ఏరోనాటికల్ రేడియో ఆఫ్ థాయ్‌లాండ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 379 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్‌కు బాంబు బెదిరింపు గురించి సమాచారం అందింది. దీంతో ఆయన వెంటనే ఫుకెట్‌కు తిరిగి వెళ్లేందుకు అనుమతి కోరారు. ఫుకెట్ విమానాశ్రయ అధికారులు తక్షణమే స్పందించి, ఎయిర్‌పోర్ట్ కంటింజెన్సీ ప్లాన్‌ను అమలులోకి తెచ్చారు. బాంబు బెదిరింపుల సమయంలో అనుసరించాల్సిన నిర్దేశిత అత్యవసర నిబంధనల ప్రకారం ప్రయాణికులందరినీ సురక్షితంగా విమానం నుంచి దించివేసి, సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం అధికారులు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక సోదాల్లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని తాజా సమాచారం ద్వారా తెలిసింది. అయితే, విమానంలో ఒక బాంబు బెదిరింపు నోటు దొరికిందని అధికారులు ధ్రువీకరించారు. ఆ నోటును ఎవరు రాశారు, దానిని ఎవరు గుర్తించారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నోటును కనుగొన్న ప్రయాణికుడిని అధికారులు విచారిస్తున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా భారతీయ విమానయాన సంస్థలు, విమానాశ్రయాలకు నకిలీ బాంబు బెదిరింపులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. గతేడాది తొలి పది నెలల్లోనే దాదాపు 1,000 వరకు ఇలాంటి తప్పుడు కాల్స్, సందేశాలు అందాయని, ఇది 2023లో నమోదైన సంఖ్య కంటే దాదాపు పది రెట్లు ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగించింది. రవాణా మంత్రిత్వ శాఖ మరియు ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 14 జూన్ 2025




www.viswamvoice.com

## ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు

### అవినీతి సామ్రాట్ చిర్ల జగ్గిరెడ్డి నీతులు వల్లిస్తున్నారు

### ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి



**కొత్తపేట జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్.** తాను చేసిన అవినీతిని ఎదుటివారికి అంటిస్తే తాను పునీతులవుతానని ఆయన భావిస్తున్నట్లు ఉన్నారు. జిల్లాలోనే ఇసుక,మట్టి, మద్యం మాఫియా సామ్రాట్ గా పేరున్న కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తాను చేసిన అవినీతి,అక్రమాలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కి ఆపాదిస్తూ మాట్లాడటం వారికే చెల్లింది వాలంటీర్ పోస్టు మొదలుకొని బదిలీల వరకు ముడుపులందందే ఏ పని చేయని వారా మాట్లాడేది. అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుంది అన్న రీతిలో ఆయన మాట్లాడుతున్నారు. ఇంటి పేరును మార్చి మాట్లాడారు, పౌరుషం వస్తుందని చెప్తున్నారు, ఈ పెద్దమనిషి సారా,బ్రాందీ వ్యాపారాలతో సంబంధం లేని సత్యానందరావుని సారా సత్యానందరావు అని సంబోధించడం,గత రెండు దశాబ్దాలుగా అదే మాట పట్టుకుని మాట్లాడటం ఆయన చిల్లర మాటలుకు నిదర్శనం కాదా.వారి ప్రవర్తన బట్టే ఆయన్ని చిల్లర జగ్గరెడ్డి అని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.దేవుని ముందు ప్రమాణాలు అంటున్నారు, తనకు ఇసుక,మద్యం,మట్టి వ్యాపారంతో గతంలోనూ ఇప్పుడు సంబంధం లేదని ప్రమాణం చేయగలరా ఎదుటివారికి నీతులు చెప్పేముందు మనం ఏంటో ముందు గ్రహించుకుని మాట్లాడాలి మితిమీరిన అహంతో ఎదుటివారిని చిన్న చూపు చూసే నైజం మీది నియోజకవర్గ అభివృద్ధిలో మీరు చేసింది ఏమీ లేదు. కబుర్లతో కాలక్షేపం చేయడం తప్ప ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు.మీ గారడీ మాటలు కట్టిపెట్టి ఇకనైనా ప్రతిపక్ష పాత్ర అయినా న్యాయం చేయండి అని కోరుతున్నాం అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి.గనిశెట్టి వీరేష్ కొత్తపేట మండల టిడిపి అధ్యక్షుడు.కడలి భీమేశ్వర రావు కొత్తపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి.పల్లి ఏసు కొత్తపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు తెలియజేశారు.

## హామీ ఇచ్చినట్లుగా కనీస వేతనాన్ని పెంచి నాయీ బ్రాహ్మణులకు పెరిగిన కనీస వేతన చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే



కొత్తపేట ఆత్రేయపురం జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వారి కనీస వేతనాన్ని రూ.20వేల నుంచి రూ.25 వేలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచింది. వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పెరిగిన వేతన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సూర్య చంద్రరావు ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం మరియు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలి లొల్ల సైఫాన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్.** లొల్ల వద్ద 2.92 కోట్ల వ్యయంతో శరవేగంగా జరుగుతున్న సైఫాన్ పనులను ఎమ్మెల్యే సత్యానందరావు శుక్రవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. సైఫాన్ నిర్మాణం పనుల వల్ల శనివారం వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళే వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## విమాన ప్రమాదంలో మృతి చెందినవారికి వాడపల్లిలో నివాళులు

### అర్పించి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్.** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందినవారికి వాడపల్లిలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నివాళులు అర్పించి తీవ్ర సంతాపం తెలియజేశారు.వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి ఆయన ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వాడపల్లి ఆలయం వకుళమాత అన్నదాన భవనం

### పార్కింగ్ కేంద్రం, రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు





**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్.** ప్రముఖ పుణ్యక్షేత్రం,కోనసీమ తిరుమలగా ప్రఖ్యాతి వహించిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న వకుళమాత అన్నదాన భవనం, పార్కింగ్ కేంద్రం, రహదారి నిర్మాణ పనులను శుక్రవారం కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు పరిశీలించారు.అభివృద్ధి పనులను సమీక్షించారు. ఎటువంటి లోపాలు తలెత్తకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానాన్ని పరిశీలించారు.భక్తులకు లభిస్తున్న సౌకర్యాల గురించి, అన్నదానం ఏర్పాట్ల గురించి, భోజనం ఎలా ఉంది వంటి అంశాలను భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆలయ అధికారులను ఆదేశించారు.

## 8వ వింతగా కొత్తపేట నియోజకవర్గంలో బండారు బ్రదర్స్ అవినీతి గిన్నిస్ బుక్ లో పేర్లు

### అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




**కొత్తపేట జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. 8వ వింతగా కొత్తపేట నియోజకవర్గంలో బండారు బ్రదర్స్ పెట్టిన పిరమిడ్ ఇసుక కొండలకు కచ్చితంగా పేరు వస్తుంది బండారు బ్రదర్స్ లో బ్రహ్మానందం ఎవరో ఆలీ ఎవరో మీరే చెప్పాలి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ప్రజలపై జరిగిన అక్రమాలకు అన్యాయాలకు మీరు నిన్న విజయోత్సవ ర్యాలీ జరుపుకున్నారా జగన్ ఇచ్చిన అమ్మఒడిగాని,చేయూతగాని, కాపు నేస్తం గాని,చంద్రబాబు ఇస్తే మీరు ఏ పండగ అయినా చేసుకోండి పర్వాలేదు అవినీతి గురించి కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలలో అవినీతిలో రెండవ స్థానంలో ఉన్న బండారు సత్యానందరావు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కొత్తపేట నియోజకవర్గం పరిధిలో బండారు సత్యానందరావు, బండారు శ్రీనివాస్ కలిసి పెట్టిన అవినీతి పిరమిడ్ ఇసుక కొండలు చూస్తే ఎవరు అవినీతి చేస్తున్నారన్నది ప్రజలకి తెలుస్తుంది అన్నారు.బెల్ట్ షాపుల్లో మీరు వసూలు చేసే బీటాక్స్ గురించి ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం గురించి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమలాపురం బస్టాండ్‌లో సైకిల్ స్టాండ్ పేరిట నిలువ దోపిడి

### సైకిల్ స్టాండ్ నిర్వాహకులు ఆర్టీసీ నిబంధనలు లీజు ఒప్పందాలను ఉల్లంఘించి తమ ఇష్టానుసారం డబ్బులు వసూలు




**కొత్తపేట జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సైకిల్ స్టాండ్ నిర్వహకులు అధిక రేట్లు వసూలు చేసి ప్రయాణికులు జేబులు గుల్ల చేస్తున్నారు. అమలాపురం బస్టాండ్ లో వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేసేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రయాణికులు స్కూటర్లు బైక్స్ వంటి వాహనాలపై వచ్చి బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సైకిల్ స్టాండ్ లో పెట్టుకుంటారు. గంటల ప్రాతిపదికన సైకిల్ స్టాండ్ నిర్వాహకులు ఆర్టీసీ ఇచ్చిన లీజు దారులు ఎవరైతే ఉన్నారో వారు ఆర్టీసీ నిబంధనల ప్రకారం డబ్బులు వసూలు చేయాలి.ఆర్టీసీ నిబంధనల ప్రకారం ఆరు గంటల లోపు 20 రూపాయలు, 12 గంటల్లోపు 30 రూపాయలు, 24 గంటల్లోపు 40 రూపాయలు మోటార్ సైకిల్ పెట్టుకున్నందుకు రుసుం వసూలు చేస్తారు. అయితే సైకిల్ స్టాండ్ నిర్వాహకులు ఆర్టీసీ నిబంధనలు లీజు ఒప్పందాలను ఉల్లంఘించి తమ ఇష్టానుసారం డబ్బులు వసూలు చేస్తున్నారు. సైకిల్ స్టాండ్ లో ఏర్పాటు చేయవలసిన నిబంధనల మేరకు ధర్ల పట్టిక కూడా ఎక్కడో లోపల కనిపించకుండా మూలను పెడుతున్నారు. నాలుగు గంటలకి 20 రూపాయలు 6 గంటల్లోపు 30 రూపాయలు 6 గంటలు దాటితే 40 రూపాయలు 24 గంటలు 50 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. దీనిపై అడిగితే నిర్వాహకులు పెదవి విప్పరు. ఆర్టీసీ అధికారులు పట్టించుకోరు. ఏదైనా అంటే లీజు దారులకు ఆర్టీసీ సిబ్బందికి మధ్య ఈ వ్యవహారాల్లో కొంత లాలూచీలు ఉన్నాయని సందేహం ప్రయాణికులు వ్యక్తపరుస్తున్నారు. లీజుదారులపై అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

## ఖరీఫ్ సీజన్లో 13 18 వరి వంగడాన్ని అధికారులు ప్రోత్సహించాలి



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 13** కోనసీమ జిల్లాలో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం పాడి పరిశ్రమ అభివృద్ధి, కాలువ గట్లపై ఉపాధి అనుసంధా నంతో కూర గాయల సాగు ఖరీఫ్ సీజన్లో స్వర్ణ వరి వంగ డానికి బదులు వరి పంట నిటారుగా నిలబడి ఉండే 1318 వరి వంగడాన్ని ప్రోత్సహించడం అనే ముఖ్యమైన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రానున్న రుతుపవనాలు నేపథ్యంలో ముందస్తు సన్నద్ధతపై వ్యవసాయ వశసంవర్ధక, ఉద్యాన నరేగా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్లో ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సేంద్రీయ ఉత్పత్తుల ద్వారా మానవుల జీవన ప్రమాణాల మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. నరేగా అనుసంధానంతో కాలువ గట్లు అభివృద్ధి చేసి కూర గాయలు సాగును ప్రోత్సహించడం పాడి పరిశ్రమ అభివృద్ధికి పశువుల యూనిట్లు పశుగ్రాసం అభివృద్ధికి చర్యలు గైకొనాలని సూచించారు. పశుసం వర్ధక శాఖ అధికారులు మీరు జాతి పాడిప శువులను అందించేం దుకు వివిధ కార్పొరేషన్లు బ్యాంకుల ద్వారా రాయి తీతో కూడి న రుణాలు ఇప్పించి పాడి పరిశ్రమగా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పశుగ్రాసం అభి వృద్ధికి నరేగా అనుసంధా నంతో చర్యలు గైకొనాల న్నారు. కోకో పంట సాగు ను నరేగా అనుసంధానం తో మూడు సంవత్సరాల పాటు ఎకరాకు మెటీరియల్ ,వేతన కాంపోనెంట్ల కింద రూ 1, లక్ష 59,000 గ్రాంట్ గా అందిస్తుందని తెలిపారు. కొబ్బరి తోట ల్లో అంతర్ పంటలుగా కోకో సాగును కనీసం వెయ్యి ఎకరాలలో నరేగా అనుసంధానంతో ప్రోత్సహించాలని ఉద్యాన శాఖను ఆదేశించారు. కోకో సాగుకు అనువైన మండలాలలో రైతు సేవా కేంద్రాల ద్వారా లక్ష్యాలు నిర్దేశించి అంబాజీపేట ఉద్యాన విశ్వవిద్యాల యం సాగుకు చర్యలు చేపట్టాల న్నారు. అదేవిధంగా పశుగ్రాస విత్తనాల ను రాయితీపై అందించి పశు గ్రాసం, పశువుల కొట్టాల నిర్మాణం కొరకు నరేగా ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రైతుకు లాభ దాయకంగా ఉండే 1318 వరి వంగ డాన్ని ఖరీఫ్ సీజన్లో ప్రతి మం డలంలో కనీసం 50% విస్తీర్ణంలో సాగు చేసేలా రైతులను అన్ని విధాల ప్రోత్సహించాలన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సహజ సేంద్రియ వ్యవసాయం ద్వారా దిగుబడులు పెం చాలని సూచించారు. పశుగ్రాసా లను పెంచుతూ పశువు లకు మేతగా వేయడంతో పాటు భూసా రాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో పాడి పశువుల సంఖ్యను పెంచే దిశగా అధికారులు సమ న్వయంతో పాటుపడాల న్నారు. పశువుల యూని ట్ల కొనుగోలు సంబంధించి స్కేల ఆఫ్ ఫైనాన్స్ ను పెంచేందుకు చర్యలు గైకొంటామన్నారు. పశుగ్రాసం విస్తీర్ణానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికలను అధికారులు సంయుక్తంగా రూపొం దించాలన్నారు. ఎం టి యు నిక్రా 1443 నూతన వరి వంగడాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు రెండు కేజీల వరి విత్త నాల ప్యాకెట్లను రైతుల కు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఉద్యాన అధికారి బివి రమణ, డ్వామా పిడి మధుసూదన్ పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు, ఎల్ డి ఎం కేశవ వర్మ, మూడు శాఖల సిబ్బంది పాల్గొ న్నారు.

## లొల్ల సైఫాన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే




**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్.** లొల్ల వద్ద 2.92 కోట్ల వ్యయంతో శరవేగంగా జరుగుతున్న సైఫాన్ పనులను ఎమ్మెల్యే సత్యానందరావు శుక్రవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. సైఫాన్ నిర్మాణం పనుల వల్ల శనివారం వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళే వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**కొత్తపేట జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్.** సేరేపాలెం పలివెల గ్రామం కొత్తపేట మండలం తులా సతీష్ వయసు 31 మృతుని తండ్రి పనికి వెళ్లి డబ్బులు ఇవ్వకుండా ప్రతిరోజు మద్యం తాగుతున్నాడని మందలించినట్లు దానిపై స్నానం చేయాలి అని వాటర్ బకెట్ మరియు వాటర్ హీటర్ తీసుకుని గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నట్లు కొంచెం సేపటి తర్వాత గదిలో శబ్దం రాగా ఫిర్యాదు తండ్రి కిటికీలో నుంచి చూడగా గదిలో మంచం పైన ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని వేలాడుతున్నట్లు గ్రామస్తుడు సహాయంతో తలుపు ఓపెన్ చేసి చూడగా స్పృహ లేకుండా లేకుండా ఉన్నట్లు వెంటనే కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళ డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించినట్లు మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు పై కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నని తెలియజేశారు.

# పరిస్థితి చేయిదాటకముందే ఒప్పందానికి రండి

ఇరాన్‌తో అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఇప్పటికే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా అణు ఒప్పందంపై ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని హెచ్చరించారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని ఇరాన్‌కు ట్రంప్ సూచించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు అవకాశం తర్వాత అవకాశం ఇస్తూ వస్తున్నామని గుర్తుచేశారు. తమతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎన్నిసార్లు సూచించినా టెహ్రాన్ అంగీకరించలేదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, అందులో చాలామటుకు ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని ట్రంప్ వెల్లడించారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఇజ్రాయెల్‌కు తెలుసని, ఆ తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.

ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, భారీ విధ్వంసం జరిగిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మారణహోమం మరింత దారుణంగా మారడానికి కొంత సమయం పడుతుందని, పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ తమతో అణు ఒప్పందం చేసుకోవాలని సూచించారు.



తాను చెప్పినట్లు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవని తెలిపారు. కాగా ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య నెలకొన్న తాజా ఉద్రిక్తతలవల్ల పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హుస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బఘేరి కూడా మరణించారు. ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు శుక్రవారం ప్రకటించారు.

## అందుకే నాకు మంటలు అంటుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. "నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదు" అని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా డీడీ న్యూస్ మీడియాతో మాట్లాడారు.

ఆసుపత్రిలో విశ్వాస్ కుమార్‌ను పరామర్శిస్తున్న ప్రధాని మోదీ

"అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది" అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటులో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఎయిరిండియా ప్రమాదం.. దొరికిన బ్లాక్ బాక్స్



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్(గుజరాత్) ఎయిరిండియా విమాన ప్రమాద విచారణలో పురోగతి చోటు చేసుకుంది. ఘటనా స్థలం నుంచి బ్లాక్ బాక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో మరిన్ని కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. అంతకు ముందు.. బ్లాక్‌బాక్స్ దొరికిందంటూ ప్రచారం జరగ్గా.. అధికారులు కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ఎయిరిండియా బోయింగ్ 787–8 విమానం కూలిన బీజే మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై ఆరంజె కలర్‌లో ఉన్న బ్లాక్ బాక్స్ లభ్యమైంది. ఏ171 బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంనతరం, బ్లాక్ బాక్స్‌ను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఈ బ్లాక్ బాక్స్‌లో సీవీఆర్, ఎఫ్‌డీఆర్ భాగాలుంటాయి. వీటిల్లో విమాన డేటా రికార్డింగ్, వేగం, ఎత్తు గురించి తెలుసుకునే అవకాశం ఉంది. సీవీఆర్‌లో రికార్డయిన చివరి రెండు గంటల పైలెట్, కోపైలెట్‌ల మధ్య సంభాషణ వినొచ్చు. గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలి.. పేలిపోయింది. ఘటనలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు జనావాసాలపై కూలి మరో 24 మంది మొత్తం 265 మంది మరణించారు. విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు ఈ కేసును ప్రత్యే బృందం దర్యాప్తు జరుపుతోంది.

# దశాబ్దాల శత్రుత్వం.. 'అణుబూచి' సాక్షిగా భగ్గు మంది



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్ అన్నంత పని చేసింది. ఇరాన్‌పై దాడి చేస్తామంటూ గత కొన్నాళ్లుగా చెప్పుకొచ్చిన టెల్ అవీవ్.. శుక్రవారం ఇరాన్‌లోని అనుమానాస్పద అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. ఐఆర్‌జీసీ అధిపతి మేజర్ జనరల్ హుస్సేన్ సలామీ, న్యూక్లియర్ సైంటిస్టు డాక్టర్ ఫెరెయుద్దీన్ అబ్బాసీ, షహీద్ బెష్తీ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ, డీన్ డాక్టర్ అబ్దుల్ హమీద్ మినౌచెహర్ తదితర ప్రముఖులను మట్టుబెట్టింది. అసలు ఈ రెండు దేశాలకు ఎందుకీ శతృత్వం ఎప్పటి నుంచి ఇది నడుస్తోంది?

### దశాబ్దాల శత్రుత్వం

ఈ రెండు దేశాల మధ్య శత్రుత్వం ఈనాటిది కాదు.. దశాబ్దాల కాలం నుంచి కొనసాగుతోంది. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను ఇరాన్ ప్రధాన శత్రువులుగా గుర్తించింది. అయితే, ఇది ఇరాన్ చివరి షా మహ్మద్ రెజా పహ్లా నిర్ణయం మాత్రమే. ఆ తర్వాతి కాలంలోనూ ఆ శత్రుత్వం కొనసాగింది. టెహ్రాన్ అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తోందని ఇజ్రాయెల్ గత 20 ఏళ్లుగా ఆరోపిస్తూనే ఉంది. అయితే శాంతియుత ప్రయోజనాల కోసమే అణు కార్యక్రమం చేపడుతున్నట్లు ఇరాన్ చెప్పుకొస్తోంది. మరోవైపు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఏఈఏ) మాత్రం ఇరాన్ దగ్గర అణ్వాయుధాల ఉత్పత్తికి తగినంత యురేనియం నిల్వలు ఉన్నట్లు గతంలోనే హెచ్చరించింది. 2003 వరకు ఆ దేశం వ్యవస్థీకృత అణ్వాయుధ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐఏఈఏ తోపాటు పాశ్చాత్యదేశాలు కూడా నొక్కి చెప్పాయి. ఇరాన్ మాత్రం.. అలాంటిదేమీ లేదని చెబుతూనే.. అణ్వాయుధాల తయారీకి అవసరమైన యురేనియం నిల్వలను అభివృద్ధి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశం నుంచి ముప్పు పొంచి ఉందని గ్రహించిన ఇజ్రాయెల్.. అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులకు దిగింది.

### బలహీన పడిన యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్

గతంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడులకు దిగనప్పటికీ.. 40 ఏళ్లుగా ఆ దేశంతో పరోక్షంగా యుద్ధం చేస్తూనే ఉంది. ఉగ్రవాద అనుబంధ గ్రూప్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి.. ఇజ్రాయెల్‌పైకి ఉసిగొల్పుతోంది. గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హూతీలు, ఇరాక్, సిరియాలో మిలిషియా సంస్థలు ఆ కోవకు చెందినవే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు దాడి చేసిన తర్వాత 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' క్రమంగా బలహీనపడటం మొదలైంది. హమాస్ ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయెల్ యుద్ధం ప్రకటించి.. వారి స్థావరాలను నేలమట్టం చేసింది. సొరంగాలను సైతం వదల్లేదు. వారికి మద్దతుగా లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా దాడులకు పాల్పడ గా.. వారి మౌలిక వసతులను సైతం ఇజ్రాయెల్ దెబ్బతీసిం ది. ఈ తరహా చర్యలతో ఉగ్రనెట్‌వర్క్ బలహీన పడింది.

### ఇప్పటికే ఆలస్యమైందా?

ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని ఎప్పుడో గ్రహించిన ఇజ్రాయెల్.. అనువైన సమయం కోసం వేచి చూసింది. ఓ వైపు ఉగ్రనెట్‌వర్క్ బలహీనపడటం, మరోవైపు అణు కార్యక్రమానికి సంబంధించి అమెరికా చేస్తున్న ప్రతిపాదనలను ఇరాన్ పదే పదే తిరస్కరించడం ఇజ్రాయెల్‌కు బాగా కలిసి వచ్చాయి. ఈ సమయంలో దాడి చేస్తే, అమెరికా నుంచి ఇరాన్‌కు మద్దతు ఉండదు. పైగా, పరోక్షంగా అగ్రరాజ్యం ఇజ్రాయెల్‌కు సాయం చేస్తుంది. వీటితోపాటు టెహ్రాన్ భారీ మొత్తంలో యురేనియం నిల్వలను సమకూర్చుకోవడం ఇజ్రాయెల్‌ను ఒకింత భయానికి గురి చేసింది. అణ్వాయుధాలను ఉత్పత్తి చేసి.. తమ దేశంపై ప్రయోగిస్తుందన్న భయంతో ముందుగానే ఆయా కేంద్రాలను నేల మట్టం చేయాలని నిర్ణయించి.. దాడులకు దిగింది. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పష్టం చేశారు. ' మా మనుగడను సవాల్ చేసే ఇరాన్ ముప్పును తిప్పికొట్టేందుకే ' ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టాం' అని నెతన్యాహు బహిరంగ ప్రకటన చేశారు. ఇప్పటికే ఆలస్యమైందని, ముప్పును పూర్తిగా తొలగించేంత వరకు ఆపరేషన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్ కూడా ప్రతిదాడులు ప్రారంభించింది. భారీ సంఖ్యలో డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఇంకెన్నాళ్లు కొనసాగుతాయో చెప్పలేని పరిస్థితులు తలెత్తాయి. ఇప్పటికే రెండు యుద్ధాలతో సతమతమవుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తాజా పరిస్థితులు ఇంకెలాంటి ప్రభావం చూపిస్తాయోనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎయిరిండియా పెను విషాదం.. డీజీసీఏ కీలక నిర్ణయం



**ఢిల్లీ:** ఎయిరిండియా బోయింగ్ 787–8 విమాన ప్రమాదంతో భారత పౌర విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఎయిర్‌లైన్స్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో తనిఖీలు చేపట్టాలని సూచించింది. ముఖ్యంగా బోయింగ్ విమానాల్లోని 787 విమానాల్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బోయింగ్ విమానాల్ని పరిశీలించిన వెంటనే నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787%–%8 డ్రీమ్‌లైనర్ ఏఐ171 విమానం టేకాఫైన 39 సెకన్లలోనే కుప్పకూలింది. వందల మందిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తర్వాతే డీజీసీఏ తక్షణ చర్యలకు ఉపక్రమించింది.

## అమెరికాలో తప్పిన ఘోర విమాన ప్రమాదం

### ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపు తప్పిన విమానం




**న్యూ ఢిల్లీ :** అమెరికాలో ఘోర విమాన ప్రమాదం తప్పింది. బోస్టన్‌లోని లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వేపై ఓ విమానం అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. జెట్‌బ్లూ సంస్థకు చెందిన 312 విమానం షికాగో నుంచి బోస్టన్‌లోని లోగాన్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై ఒక్కసారిగా అదుపుతప్పింది. రన్‌వే నుంచి జారి పక్కకు దూసుకెళ్లింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై జెట్‌బ్లూ సంస్థ స్పందించింది. విమానం ల్యాండింగ్ తర్వాత రన్‌వే నుంచి పక్కకు దూసుకెళ్లినట్లు పేర్కొంది. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు.

### ఆపరేషన్ రైజింగ్ లయన్.. నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై దాడి..

# రేడియేషన్ లేదన్న ఐఏఈఏ



**టెహ్రాన్ :** ఆపరేషన్ రైజింగ్ లయన్‌లో భాగంగా ఇరాన్ అణ్వాయు స్థావరాలపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఇరాన్ ఆగడాలను ఆపాలన్న ఉద్దేశంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. అయితే ఇరాన్‌లో ఉన్న పలు అణు కేంద్రాలపై దాడి చేశారు. దాంట్లో నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై కూడా ఇజ్రాయిల్ అటాక్ చేసింది. ఆ కేంద్రంపై పలుమార్లు తీవ్రంగా దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. నటాంజ్‌లో అణు శుద్ధీకరణ జరుగుతున్నది. ఇక్కడ అండర్‌గ్రౌండ్‌లో న్యూక్లియర్ సైట్ ఉన్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇరాన్‌లోని ఫోర్డోలో కూడా మరో అండర్‌గ్రౌండ్ న్యూక్లియర్ సైట్ ఉంది. నటాంజ్ కేంద్రం నుంచి భారీ స్థాయిలో నల్లటి పొగ వస్తున్న విజువల్స్ రిలీజ్ అయ్యాయి. అయితే ఏ మేరకు డ్యామేజ్ జరిగిందన్న దానిపై క్లారిటీ లేదు. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో పలువురు మృతిచెందినట్లు తెలుస్తోంది. దేశ రాజధాని టెహ్రాన్ కేంద్రంగా కూడా బాంబుల వర్షం కురిసింది. కేవలం ఇరాన్ అణ్వాయుధ ప్రోగ్రామ్ లక్ష్యంగా ఇజ్రాయిల్ మిలిటరీ దాడులకు దిగింది. ఇరాన్ వద్ద 15 అణు బాంబులకు కావాల్సినంత శుద్ధి చేసిన యురేనియం ఉన్నట్లు ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది. అయితే ప్రపంచ దేశాలను టార్గెట్ చేసే ఉద్దేశంతో ఇరాన్ త్వరితగతిన అణ్వాయుధాలను రూపొందిస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను తయారు చేస్తున్నదని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. ఇలాంటి సందర్భంలో ఇరాన్‌పై దాడి చేయడం తప్ప మరో అవకాశం లేదని ఇజ్రాయిల్ స్పష్టం చేస్తున్నది. అణ్వాయు సమీకరణపై దృష్టి పెట్టిన ఇరాన్.. సంపూర్ణ దశకు చేరువైనట్లు ఇంటెలిజెన్స్ ద్వారా తెలిసినట్లు ఇజ్రాయిల్ చెప్పింది. నజాంట్ అణు కేంద్రంపై దాడి తర్వాత అక్కడ ఎటువంటి రేడియేషన్ లీక్ జరగలేదని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. రేడియేషన్ లెవల్స్ పెరగలేదని స్పష్టం చేసింది. దాడుల సమయంలో బుషేహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను టార్గెట్ చేయలేదని కూడా అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ తెలిపింది.

## విమాన ప్రమాదం.. సహాయక చర్యలకు అండగా ఉంటాం



**ఇంటర్నెట్ డెస్క్:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ దంపతులు సానుభూతి తెలిపారు. అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు సాయం చేయడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ రిలయన్స్ నేడు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రమాదం తననెంతో కలచివేసిందని అంబానీ దంపతులు ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టం చూసి మాతో పాటు రిలయన్స్ కుటుంబం మొత్తం ఆవేదనకు గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. ప్రస్తుతం అక్కడ కొనసాగుతోన్న సహాయక చర్యలకు రిలయన్స్ మద్దతు ఇస్తుంది. సాధ్యమైనంత వరకూ అన్నివిధాలా సాయం చేయడానికి సిద్ధంగా ఉంది. బాధితులకు జరిగిన నష్టాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం" అని ముఖేశ్ దంపతులు తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది చనిపోయారు. వైద్య కళాశాల సముదాయంపై విమానం కూలడంతో మరో 24 మంది మృతి చెందారు. ఈ విషాదంపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## విమాన ప్రమాదం లో మరణించిన మెడికో విద్యార్థులకు నివాళులు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో అసువులు బాసిన ప్రయాణికులకు మరియు మెడికో విద్యార్థులుకు నివాళులర్పించిన అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ఏవీపీ గోకరకొండ నాగేంద్ర ఏరియా కోఆర్డినేటర్ తేతల సత్యనారాయణ రెడ్డి సెక్రెటరీ బురగాయల శివరామకృష్ణ ట్రెజరర్ నాయుడు జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు గోటేటి గంగాధర్ నూకల సత్యనారాయణ నమ్మిన వీరబాబు పేర్ని లక్ష్మీనారాయణ పుత్సా కృష్ణ కామేశ్వరరావు కుడిపూడి త్రినాథ్ పెనుమాల చిట్టిబాబు పట్నాల రమణ వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర రావు యర్రమిల్లి సత్యనారాయణమూర్తి వీరభద్రరావు నూకల సత్యనారాయణ కే వి బి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్ స్టాండ్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశములు మేరకు రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డి. అఖిల ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సు డిపో నందు ప్రయాణికులకు కల్పిస్తున్నటువంటి సేవలు,సౌకర్యాలు,డిపో నందు శుభ్రత,క్యాంటీన్లో అమ్మే తినుబండారాలు యొక్క ధరలు, టాయిలెట్స్ మరియు టూ- వీలర్ పార్కింగ్ ధరలు పై ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మరియు తదితరులు హాజరయ్యారు.

### ప్రతీ కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా

# ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** స్వర్ణాంధ్ర 2047 దార్శ నికతకు అనుగుణంగా ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామి కవేత్తగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేలా యువత మహిళలను ప్రోత్సహిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యు లకు సూచించారు శుక్రవారం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి 15వ సమావేశం జరిగింది. ఈ సమావే శంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పు రోగతి, క్లస్టర్ల అభివృద్ధి బిజినెస్ ప్రోత్సాహ కాలు ఈజీ ఆఫ్ డూయింగ్ , పీఎం విశ్వకర్మ యోజన నూతన ప్రతిపాదనలు భూముల లభ్యత 14వ సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సా హిక పారిశ్రామికవేత్తల ప్రతిపాదనలకు అనుమ తులను, రాయితీలను సింగిల్ విండో పద్ధతిలో 209 ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చామ న్నారు. పీఎం విశ్వకర్మ ద్వారా 4500 మందికి శిక్షణ ఇవ్వడంతోపాటు 687 మందికియూనిట్లు బ్యాంకర్ల సహకారంతో గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. కమిటీ ఆమోదంతో 21 క్లైముల కు సంబంధించిన 17 యూనిట్లకు కోటి 78 లక్షల 47 వేల 415 రూపాయలు చేశామ న్నారు. పరిశ్రమలకు సంబంధించి మనమిత్ర యాప్ లో 13 సర్వీసులు ఉన్నాయని ఇస్ ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాప్ ను జిల్లాలో 1038 మంది వినియోగించుకుం టున్నారన్నారు. సముద్రపు నాచు పైలెట్ ప్రాజెక్టుకై నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ సహకారం కోరడం జరిగిందని నాబార్డ్ కు ఫండింగ్ ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశిం చారు. జిల్లాలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కొరకు ఎస్టి ఎస్సి లబ్ధిదారులను కేటగిరీలు వారిగా విభజించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు ఎస్సీ ఎస్టీలకు మూడు కిలోవాట్ల వరకు సోలార్ ప్యానల్ యూనిట్లు ఉచితంగా ఏర్పాటు చేయాలన్నారు. కోకో పర్మెంటేషన్ యూనిట్ ఏర్పాటు కు ప్రతిపాదించి న సమగ్ర నివేదిక అంశా లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన తిలకించారు. ఏడాదికి 370 మెట్రిక్ టన్నులు కోకో ప్రాసెసింగ్ చేసే యూనిట్ మిషనరీ ఏర్పాటుకు జిల్లాలో సొసైటీనీ రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో ఏర్పాటు చేసి నాబార్డ్ సహకారంతో యూనిట్ నెలకొల్పేందుకు చర్యలు గైకొనడం జరుగుతుంద న్నారు. ఈ యొక్క ప్రతిపాదనల సాధ్యసా ధ్యాలపై అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలకు డిపిఆర్ ను నివేదించాల ని ఆదేశించారు పరిశ్ర మల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాల న్నారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు విషయంలో స్థూల విలువ జోడింపు పెంపు ఆధారం గా సమన్వయ శాఖల అధికారులు ప్రతిపాదన లు సిద్ధం చేయాలని తెలియ చేశారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి సాధిం చడం లో ఆశావహ దృక్ప థం కలిగిన ప్రతిపాదన లు రూపకల్పన చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పరిశ్రమల అనుమతులు విషయ%శీ%లో యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా చర్యలు చేప ట్టాలని కోరారు. అనుమతుల విషయ%శీ%లో ఖచ్చితమైన మార్గదర్శకాలు అను సరించి, సరళీకృత విధానాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్క్ మౌలిక సదుపా యాల అభివృద్ధికి సంబంధించి పనులను ఏపిఐఐసి ద్వారా చేపట్ట డం జరుగుతుందని, అందుకు అనుగుణంగా యూనిట్స్ కార్యకలాపా లు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పర్యా వరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ప్రతిపాదన సఫలీకృతం అయ్యే విధంగా సూచనలతో ఆయా పరిశ్రమల ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. విజన్‌ఏ 2047 కు అనుగుణంగా లక్ష్యం సాధించే దిశగా పురోగతి సాధించాల్సి ఉంటుంద న్నారు. ఇదే సమయంలో సమయపాలన ఖచ్చితం గా పాటించాలని, క్లస్టర్ ఏరియాల అభివృద్ధి సామర్థ్య పెంపుపై దృష్టి పెట్టాలన్నారు చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయి తీల క్రింద ఉత్పాదక సేవా రంగాలను ప్రోత్స హించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్ , ఏపీఐఐసి జోనల్ అధికారి రమణా రెడ్డి జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, పశుసంవ ర్ధక అధికారి వెంకట్రా వు, జిల్లా మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు

## తనిఖీ చేతుండగా టాటా వ్యాన్‌పై 42 బస్తాల పిడిఎస్ రేషన్ బియ్యం పట్టివేత




**కొత్తపేట జూన్ 13.విశ్వం వాయిస్ న్యూస్.** అక్రమ ప్రభుత్వ పిడిఎఫ్ రైస్ రవాణా జరుగుతుందని ఇన్ఫర్మేషన్ రాగా చెందిన ఇద్దరు వీఆర్వోలను తీసుకుని జొన్నాడ హైవే వద్దకు వెళ్లి వాహనములు తనిఖీ చేతుండగా టాటా అశోక్ లేలాండ్ దోస్త్ వ్యాన్ పై 42 బస్తాల ( 2110 కేజీల) పిడిఎస్ రేషన్ తరలిస్తుండగా స్వాధీన పరుచుకున్నారు పిడిఎస్ రేషన్ మరియు ముద్దాయిలను పోలీసులను తీసుకొచ్చి దానిపై ఆలమూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది అని తెలియజేశారు.

## జొన్నాడ బ్రిడ్జ్ పైనుండి దూకే ప్రయత్నం చేయబోగా రక్షించిన రూరల్ సి ఐ విద్యా సాగర్



**కొత్తపేట జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా బిక్కవోలు మండలానికి చెందిన పలివెల శైలజ, భర్త పేరు: రాజు, వయస్సు సుమారు 30, అను ఆమె తన కుటుంభ కలహాల దృష్ట్యా ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో జొన్నాడ బ్రిడ్జ్ పైనుండి దూకే ప్రయత్నం చేయబోగా అదే సమయములో అటుగా వెల్లుచున్న రావులాపాలెం రూరల్ సి ఐ లవిద్యా సాగర్ మరియు తన సిబ్బంది ఆమెను రక్షించి, ఆమెను ఆలమూరు పోలీస్ స్టేషన్ కు తరలించి ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి తన రక్త బంధువులకు అప్పగించదమైనది అని తెలియజేశారు.

## వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా యామన గణపతి రావు



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి ఆదేశాల మేరకు ఆ పార్టీ మున్సిపల్ కన్వీనర్ య%శీ%డమూరి శ్రీనివాస్ కి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వుల మేరకు రామచంద్రపురం నియోజకవర్గం నుంచి యామన గణపతి రావు ని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగింది. శుక్రవారం పార్టీ అధిష్టానం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు రామచంద్ర పురానికి చెందిన యామన గణపతి రావుకి ఈ పదవి దక్కింది. రాష్ట్ర కార్యవర్గంలో తనకు అవకాశం ఇచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారా యణ మూర్తికి,అలాగే య%శీ%డమూరి శ్రీనివాస్ కి ఈ సందర్భంగా గణపతి రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాను చిత్తశుద్ధితో పని చేస్తానని,అలాగే ప్రజా సమస్యల మీద రాజీ లేని పోరాటం చేస్తానని ఈ సందర్భంగా గణపతి రావు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతని శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో కమిటీలు వేస్తానని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే ప్రజా సమస్యల పై వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించబడిన గణపతి రావుకి పట్టణానికి చెందిన పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

### నిరుద్యోగులు జాబ్ మేళాను

# సద్వినియోగం చేసుకోండి



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 16 న ఉదయం 10 గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో మెడ్ ప్లస్,మెట్రోకేమ్,టీమ్ లీజ్ (డీమార్ట్,ఎస్ బి ఐ కార్డ్స్), క్వెస్ కార్ప్(డిక్సన్,టైకి కాస్ట్ టెక్) కంపెనీలు హాజరుకాను న్నారు. మెడ్ ప్లస్ సంస్థ నందు ఫార్మసీ ఎయిడ్ పోస్టులకు 18 నుండి 35 సం.ల పురుష అభ్యర్థులకు,కస్టమర్ సర్వీస్ అసోసియేట్ మరియు ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు 18 నుండి 30 సం.ల పురుష అభ్యర్థులకు,వేర్ హౌస్ అసిస్టెంట్ పోస్టులకు 18 నుండి 35 సం.ల అభ్యర్థులకు పైన తెలిపిన పోస్టులకు 10 వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన వారు అర్హులు. అలాగే ఫార్మసిస్ట్ పోస్టులకు 18 నుండి 40 సం.ల అభ్యర్థులకు డి/బి/ఎం ఫార్మసీ విత్ పీసీఐ లైసెన్స్ ఉన్నవారు అర్హులు. కాకినాడ,రాజముండ్రి, విజయవాడకు ఎంపికైన వారికి వారి విద్యార్హతల ఆధారముగా 12000 నుండి 20000 వరకు మరియు ఇన్సెంటివ్స్ లభించును. వైజాగ్ కు చెందిన మెట్రోకేమ్ సంస్థలో ప్రొడక్షన్,ఆర్అండ్ డి, మెకానికల్ విభాగంలో బి ఎస్ సి,ఎం ఎస్ సి కెమిస్ట్రీ,డిప్లొమా కెమికల్, ఐ టీ ఐ ఫిట్టర్ చదివిన 22 నుండి 28 సం.ల పురుష అభ్యర్థులకు, 15500 నుండి 18500 జీతముతో ఎంపికలు నిర్వహించబడును. టీమ్ లీజ్ తరుపున డి మార్ట్,ఎస్ బి ఐ కార్డ్స్ నందు టెన్త్,ఇంటర్,ఆపై చదివిన 18 నుండి 35 సం.ల అభ్యర్థులకు కాకినాడ,రాజముండ్రి, వైజాగ్ లో పని చేసే విధముగా క్యాషియర్ మరియు బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 11000 నుండి 25000 వరకు జీతము చెల్లిస్తారు. క్వెస్ కార్ప్ తరపున డిక్సన్,టైకి కాస్ట్ టెకలి నందు 10%ష్ఠ%,ఇంటర్,డిగ్రీ, ఐటిఐ,డిప్లొమా,బిటెక్ చదివిన 18 నుండి 30 సం.ల అభ్యర్థులకు ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ మరియు ఆపరేటర్ గా తిరుపతి జిల్లాలో రేణిగుంట,మాంబట్టు లో పని చేసే విధముగా 13000 నుండి 17000 జీతముతో ఎంపికలు నిర్వహిస్తారు. రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్ నందు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడునని, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్,ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాకు మరిన్ని వివరములు కోసం 9515481671 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## పసలపూడిలో పేకాట రాయుళ్ల అరెస్టు



**రాయవరం,జూన్14,విశ్వం వాయిస్ న్యూస్,రిపోర్టర్ :** రాయవరం మండలం పసలపూడి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు రాయవరం ఎస్సై డి.సురేష్ బాబు తెలిపారు. పసలపూడి గ్రామంలో రేకు షెడ్డులో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించగా,పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి,వారి వద్ద నుండి సుమారు రూ.23,000/- నగదు, పేకముక్కలు స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితులైన, పసలపూడి గ్రామానికి చెందిన నల్లమిల్లి నాని రెడ్డి, కొవ్వూరి సుబ్బారెడ్డి, కర్రి ప్రసాద్ రెడ్డి, సలాది పుల్లయ్య రాజు, రామవరం గ్రామానికి చెందిన సత్తి వెంకటరెడ్డి లపై కేసు నమోదు చేసామన్నారు. రాయవరం పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని రాయవరం ఎస్సై డి సురేష్ బాబు హెచ్చరించారు.

# రాయవరంలో ‘రండి.. అంగన్వాడీ పిలుస్తోంది’ కార్యక్రమాలు

### మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

### ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించేలా ప్రోత్సాహం





అంగన్వాడీ కేంద్రాల్లో మూడేళ్లు నిండిన చిన్నారులను చేర్పించే ప్రక్రియతో పాటు , ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ‘రండి.. అంగన్వాడీ పిలుస్తోంది’ కార్యక్రమంలో భాగంగా, రాయవరం అంగన్వాడి సెంటర్ లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. సునీత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎం.పీ.పీ మెయిన్ స్కూల్ హెడ్ మాస్టర్ లచ్చిరెడ్డి వెంకటరమణ, మహిళా పోలీస్ లక్ష్మీ సురేఖ పాల్గొన్నారు. బడులతో పాటు సమాంతరంగా అంగన్ వాడీల్లో పిల్లలను కొత్తగా చేర్చుకుని వారికి సామూహిక అక్షరాభ్యాసాలకు ఐసీడీఎస్ అధికారులు ఏర్పాట్లు చేశారు, ఐదేళ్లు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించి, వారిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించేలా, ప్రభుత్వ పాఠశాల వసతులు, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలుపుతూ ‘రండి అంగన్వాడి పిలుస్తుంది’ నినాదంతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు , ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు సురేఖ, చంద్రకుమారి, కృష్ణకుమారి, పద్మావతి, నాగమణి, ఎస్తేరు రాణి, శైలజామణి, అంగన్వాడి ఆయాలు, తల్లులు, పాల్గొన్నారు

## విద్యుత్ షాకుతో వ్యక్తి మృతి



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం:** అంబాజీపేట మండలం కముజువారి లంక గ్రామానికి చెందిన వాసంశెట్టి పల్లంరాజు అను ఆసామి రావులపాడు నందు మురళీకృష్ణ ఆటో గ్యారేజ్ పేరున లారీ మెకానిక్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు ఈరోజు 13.06.2025 ఉదయం 11 గంటల సమయంలో. తన షెడ్డు వద్ద ఏపీ 05 టిజి 12 12 నంబరు గల టిప్పర్ లారీకి రిపేరు చేస్తుండగా అదే సమయంలో లారీ డ్రైవర్ వద్ద కోటేశ్వరరావు ఎటువంటి హెచ్చరికలు ఇవ్వకుండా లారీ లిఫ్టు క్యాబిన్ పైకి లేపడంతో సదరు లిఫ్టు పైన ఉన్న లెవెన్ కె.వి కరెంటు వైర్లకు తగిలి పనిచేసుకుంటున్న వాసంశెట్టి పల్లంరాజు కు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు మృతుని భార్య వాసంశెట్టి పల్లాలమ్మ ఇచ్చిన రిపోర్టుపై రావులపాలెం ఎస్సై ఎన్ రాము గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు

## పంప్ హౌస్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల..



**ధవళేశ్వరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** వర్షాలు మొదలవుతున్నాయని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ధవలేశ్వరం సాయిబాబా ఆలయం వద్ద 3 కోట్ల 80 లక్షల రూపాయలతో మురుగునీరు సంపు మరియు పంప్ హౌస్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గోరంట్ల పరిశీలించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఒకటి రెండు రోజుల్లో బేస్మెంట్ పనులు పూర్తి చేయాలని, వర్షాలు మొదలవుతున్నాయని, వర్షాలు ఎక్కువగా వస్తే పనులకు ఆటంకం కలుగుతుందని, అలాగే కొంతమేర నీరు నిలిచిపోయే అవకాశం ఉందని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 896వ రోజు అన్నదానం



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలో లయన్స్ క్లబ్ సేవలు ద్వారా శుక్రవారం 896వ రోజు దాత తాళ్ళరేవు మాజీ ఎంపీటీసీ గంజా లక్ష్మి సూరి బాబు కుటుంబం తరపున అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. దాతలు సహకారం ద్వారా ఎందరో అభాగ్యులకు ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిల్లకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విధంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను దాతలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు లయన్స్ క్లబ్ సభ్యులు మరియు మండల పరిధిలోని పలువురు దాతలు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం నగదు తల్లులు ఎకౌంట్లో జమ

**హర్షం వ్యక్తం చేసిన మహిళలు**

**ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి పటాలకు పాలాభిషేకం**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం లో పోచవరం కాలనీ లో ఈరోజు అనగా 13/ 6 /2025 మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ తల్లికి వందనం ఎంతమంది బిడ్డలు ఉండి చదువుకుంటే అంతమంది ఆడబిడ్డలకు తల్లికి వందనం ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఆ విధంగానే మాట తప్పకుండా ఈరోజు తల్లులు ఎకౌంట్లోని ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి ఇవ్వడం జరిగింది దానికి అనుగుణంగా ఈరోజు పోచవరం కాలనీలోని మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యాక పరమేశ్వరి ఆధ్వర్యంలో ఈరోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోచారం కాలనీ సర్పంచి సేలం నాగేశ్వరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాడేసుల ప్రేమ్ చందు మహిళా మండల అధ్యక్షురాలు కుచ్చు లపాటి స్వరాజ్యం యూనిటీ ఇన్చార్జి పల్నాటి రామకృష్ణ జనసేన ఉపాధ్యక్షులు బద్రీనాథ్ గుర్రం ప్రసాదు గాదే నారాయణ సేలంచిన్నిబీ పల్లంటి శ్రీను తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# తల్లికి వందనంలో ఆంక్షలను విధించరాదు..

**ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్న కుమార్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లికి వందనంలో ఆంక్షలు విధించకూడదని, అందరికి తల్లికి వందనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రాజమండ్రి వై. జంక్షన్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్నకుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో నమ్మించి మోసం చేసిందని రాష్ట్ర వ్యాప్తంగా నేడు, రేపు నిరసన కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు, గత విద్యా సంవత్సరం తల్లికి వందనం కూడా విడుదల చేయాలని, బదులు తెరిచిన వెంటనే తల్లుల ఖాతాల్లో వేస్తామని చెప్పి నిన్న ఊదరగొట్టిన ప్రభుత్వం సాయంత్రానికి జీవో వచ్చి జులై 5 కి వాయిదా వేయటం సరి కదాని దీన్ని ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందని అన్నారు. అధికారంలోకి రాక ముందు ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం అని చెప్పి ఆంక్షల పేరుతో ఫీస్ రీఅంబేర్స్మెంట్ ఇంట్లో ఒకరికి వస్తే మిగిలిన వాళ్ళకి తల్లికి వందనం లేదనడం ఇచ్చిన హామీని ఎగ్గొట్టడమే అని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి, రెండు వేలు కట్ చేసి ఇస్తే ఈ అధికారంలో ఉన్న వాళ్ళు అనేక ఆందోళన చేశారు మరి మీరు ఇప్పుడు తల్లికి వందనంలో 2 వేలు కోత పెట్టడం సరి అయిన పద్ధతి కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై. భాస్కర్ మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం తల్లికి వందనం విడుదల చెయ్యాలని అధికారంలో లేనపుడు ఒక మాట అధికారం వచ్చాక ఒక మాట మాట్లాడకూడదని విమర్శించారు. తల్లుల ఖాతాలో 15000 వేయాలని ఆంక్షలను తొలగించాలని, అలాగే పెండింగులో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను కదిలించి పెద్ద ఎత్తులో ఉద్యమాలు నిరవహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె. జ్యోతి, కనక, సాహితి, నాగ చైతన్య, జోసెఫ్, సౌమ్య, హేమంత్, కార్తిక్, పవన్ కుమార్, హేమ కిరణ్, అన్వేష్, మనోజ్, పర్వేజ్, శివ బాలాజీ, మౌళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగాంధ్ర మాస్ యోగ సాధనకు సర్వం సిద్ధం

**జిల్లావ్యాప్తంగా 7 లక్షల 50 వేల మంది పేర్లు నమోదు**

**నగరంలో పది ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమం**

**జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామ , సచివాలయ , ప్రముఖ కూడళ్లలో మాస్ యోగా సాధన**

**కలెక్టర్ పి. ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జూన్ 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని అదే క్రమంలో జిల్లా స్థాయిలో 8 లక్షల మందితో యోగా సాధన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలోని అధికారుల నుంచి గ్రామస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరిని యోగాంధ్రా కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 14 తేదీన ట్రయల్ రన్ కు సంబంధించిన యోగాంధ్రా సాధన కోసం సర్వత్రా సిద్ధం కావాలని, డ్రెస్ కోడ్ పాటిస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించడం పై నియోజవర్గ మండల స్పెషల్ ఆఫీసర్లు మండల అధికారులు జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జల వ్యాపారం జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రాంతాలలో యోగా సాధన నిర్ణీత సమయంలో ప్రారంభించి వాటిని రికార్డు చేయడంతో పాటు ఫోటోలను అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రులు శాసనసభ్యులు అధికారులు ఆయా నియోజకవర్గాల పరిధిలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏడు లక్షల 71 వేల మంది పేర్లు యోగాంధ్రా కార్యక్రమంలో నమోదు చేయాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 7, 52 వేల మంది పేర్లు నమోదు చేసినట్లు తెలిపారు. రాజమండ్రి రూరల్ పరిధిలోనీ వివరాలు అర్బన్ కింద నమోదు అయినట్లు తెలియ చేశారు. రాజమండ్రి నగరం పరిసర ప్రాంతాల్లో 10 ప్రాంతాలను యోగా సాధన కోసం వివిధ ప్రభుత్వ విభాగాల శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ రూపొందించడం , ఆమేరకు వెన్యూ ప్రదేశాలను గుర్తించినట్లు తెలిపారు. వాటి వివరాలు...

ఆర్ట్స్ కళాశాల దగ్గర జి ఎన్ టి రోడ్డు - పాఠశాల విద్య విభాగం %డ% కళాశాల విద్య ..

గౌతమి ఘాట్ - పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ..

సరస్వతి ఘాట్ - ఉద్యానవన శాఖ. సెరి సంస్కృతి అండ్ వ్యవసాయ సాంస్కృతిక శాఖ ....

కొత్త పుష్కర్ ఘాట్ (లోపల) - మత్స్య శాఖ

చింతాలమ్మ ఘాట్ శివుని విగ్రహం వద్ద - పరిశ్రమల శాఖ

సుబ్రహ్మణ్య మైదానం - పోలీసు శాఖ, సైనిక్ సంక్షేమ శాఖ

దానవాయిపేట ఎంపీఎల్. కార్పొరేషన్ హైస్కూల్ - రవాణా శాఖ

ఎ.కె.సి. కాలేజ్ రోడ్ - వైద్య అండ్ ఆరోగ్య శాఖ అండ్ జిజిహెచ్ ఆర్ జె వి ఎం, ఐఎంఏ

లాలాచెరువు బి.టి. రోడ్డు సమీపంలో సూర్య నమస్కారం విగ్రహాలు - ఆయుష్ శాఖ

క్వారీ మార్కెట్, శివాలయం ఎదురుగా - జిల్లా క్రీడా అభివృద్ధి మరియు శాప్

# తల్లికి వందనం పథకం వీరికి వర్తించదు!

**సచివాలయాల్లో అర్హులు, అనర్హుల జాబితాల ప్రదర్శన**

**అర్హతల సవరణకు ఈ నెలాఖరుకు గడువు**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు దేశం పార్టీ సంకీర్ణ ప్రభుత్వం సూపర్స్ సిక్స్ హామీల్లో ఒకటైన తల్లికి వందనం పథకం అమలును ఈ జూన్ 12 నుంచి ప్రారంభించింది. రూ. 10,091 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ తల్లికి వందనం అమలు చేస్తున్నారు. ఈ రూ. 10,091 కోట్లలో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించింది. ఒక కుటుంబంలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల వరకూ చదువుకునే పిల్లలు అందరికీ ఒక్కో విద్యార్థికి రూ. 15,000 చొప్పున అందించ నున్నారు. ఈ మొత్తంలో ఒక్కో విద్యార్థి తరపున తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి రూ. 13,000 లను జమ చేస్తున్నారు. మరో రూ. 2,000 పాఠశాల అభివృద్ధికి వినియోగించ నున్నారు. గత వైసీపీ ప్రభుత్వపు అమ్మ ఒడి పథకం మార్గదర్శకాలనే ఇప్పటి ప్రభుత్వం కూడా అమ్మకు వందనంకూ అనుసరిస్తోంది. అయితే అమ్మ ఒడి పథకం ఇంట్లో ఒక్క విద్యార్థికి మాత్రమే అమలు చేస్తే ఇప్పుడు ఎంత మంది పిల్లలున్నా కూడా తల్లికి వందనం అందిస్తారు. ఈ పథకం అర్హతలు, మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబ ఆదాయం రూ. 10,000, పట్టణ ప్రాంతాల్లో రూ. 12000 మించకూడదు. అలాగే కుటుంబంలోని ఒకరి పేరైనా రేషన్ కార్డులో ఉండాలి. మూడు ఎకరాలకు మించి మాగాణి భూమి ఉంటే ఆ కుటుంబానికి వర్తించదు. మెట్ట భూమి పది ఎకరాలలోపు ఉంటేనే అర్హులు. మాగాణి, మెట్ట భూములు రెండూ కలిసి కూడా పది ఎకరాల లోపు ఉండాలి. కుటుంబంలోని ఎవరి పేరు మీదైనా నాలుగు చక్రాల వాహనం ఉంటే అనర్హులు అవుతారు. అయితే ట్రాక్టర్లు, ఆటోలకు ఈ నిబంధన వర్తించదు. ఇక నెలవారీ గృహ విద్యుత్తు వినియోగం 300 యూనిట్లు దాట కూడదు. సొంతిల్లు, అద్దె ఇంటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. ఏడాది విద్యుత్ వినియోగాన్ని సగటున లెక్కించి ప్రామాణికంగా తీసుకుంటారు. 1000 చదరపు అడుగులకు మించి ఇల్లు ఉంటే ఆ కుటుంబానికి వర్తించదు. కుటుంబంలో ఎవరైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సర్వీసుల్లో పనిచేస్తున్నా వర్తించదు. దీని నుంచి పారిశుధ్య కార్మికులను మినహాయించారు. పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్లో పని చేస్తున్నా కూడా వర్తించదు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి రిటైర్ అయ్యి పింఛన్ తీసుకుంటున్న కుటుంబాలకూ వర్తించదు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 10,000, పట్టణ ప్రాంతాల్లో రూ. 12,000 లోపు ఆదాయపు ఉద్యోగుల పిల్లలకు వర్తిస్తుంది. కుటుంబంలో ఎవరైనా ఆదాయ పన్ను చెల్లిస్తున్నా వర్తించదు. / లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన హౌస్ హెూల్డ్ సర్వేలో నమోదు చేసుకుని ఉండాలి. హౌస్ హౌల్డ్ డేటాబేస్ ఆధారంగా తల్లికి వందనం అమలు చేయనున్నారు. లబ్దిదారులు హౌస్ హెూల్డ్ సర్వే చేయించుకోకుండా.. విద్యార్థుల సమాచారం మాత్రమే డేటాబేస్లో ఉంటే.. అలాంటి వారు గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలి. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో వెరిఫికేషన్ చేసి.. అర్హతను నిర్ధారించుకుని, నిబంధనలకు అనుగుణంగా ఉంటే అర్హుల జాబితాలో చేర్చుతారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్లు, ప్రభుత్వ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీలలో ఒకటి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న విద్యార్థులు తల్లికి వందనం పథకానికి అర్హులు. రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో చదివే విద్యార్థులకు కూడా తల్లికి వందనం వర్తిస్తుంది. అయితే ఐటీఐ, పాలిటెక్నిక్, ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లలో చదివే విద్యార్థులు, ఫీజు రీయింబర్స్మెంట్ పొందుతూ ఇతర కోర్సులు చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తించదు. అనాథ పిల్లలు, వీధి బాలలకు కూడా తల్లికి వందనం వర్తిస్తుంది. స్వచ్ఛంద సంస్థల ద్వారా అలాంటి చిన్నారులు స్కూళ్లల్లో చేరితే వారికి కూడా ఈ ప్రయోజనం చేకూరుతుంది. అయితే సంబంధిత ప్రభుత్వ విభాగం నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాలకు ఎన్పీసీఐ లింకింగ్, ఆధార్ సీడింగ్ తప్పనిసరి. విద్యార్థులకు 75 హాజరు శాతం తప్పనిసరి. హాజరు శాతం లేకపోతే మరుసటి ఏడాది తల్లికి వందనం అందదు. మధ్యలోనే చదువు ఆపేసినా లబ్ధి చేకూరదు. తల్లికి వందనం పథకానికి ఎవరు అర్హులు, ఎవరు అనర్హులో ఆయా వివరాల జాబితాలను ఆయా సచివాలయాల్లో ప్రదర్శించారు. అర్హత, అనర్హతకు సహేతుక కారణాలను జాబితాలో పొందు పరిచారు. అర్హతల సవరణకు ఈ నెల ఆఖరు వరకూ గడువును ఇచ్చారు. ఈ విషయమై ప్రాథమికంగా తొలుత సచివాలయాల విద్యా, సంక్షేమ కార్యదర్శులను సంప్రదించాలి.

## ఈనెల 16న ఉచిత నేత్ర వైద్య శిబిరం

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలోని క్రీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు దొమ్మేటి వసంతరావు,దొమ్మేటి శామ్యూల్ సాగర్ తెలిపారు. సంతపేట సెంటర్లోని హైస్కూల్ వద్ద ఉన్న బాప్టిస్ట్ చర్చి ఆవరణలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం నిర్వహించడం జరుగు తుందని, స్థానికులు నేత్ర వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేస్తారని, ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తారని తెలిపారు.

## సికింద్రాబాద్‌లో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పాలి

**తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్**

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు జరపాలని తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్ సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో ఓ వినతి పత్రాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు. తార్నాక - ఇఫ్లూ కూడలి మధ్య స్మారక స్థూపం ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని బండి రమేష్ తెలిపారు. ఈ అంశం పై సంబంధిత అధికారులతో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్న లోకేష్

**ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం సిఫార్సు లేఖలిచ్చే పరిస్థితి రావాలన్నది ధ్యేయం**

**సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే విధంగా విద్యావ్యవస్థలో సమూల మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) చెప్పారు. సిటిలో అప్ గ్రేడ్ అయిన అన్నపూర్ణమ్మపేట సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, వి ఎల్ పురం శ్యామలాంబ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్, మోరంపూడి స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ ను శుక్రవారం ఉదయం ఆయన పంపిణీ చేసారు. ఆయా పాఠశాలల్లో అప్ గ్రేడ్ చేసిన తరగతి గదులను ప్రారంభించి ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రయివేటు పాఠశాలల్లో సీట్లకు సిఫార్సు లేఖల కోసం తల్లిదండ్రులు వస్తూ ఉంటారని గుర్తుచేసారు. అయితే వచ్చే రెండు మూడేళ్ళలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీటు కోసం సిఫార్సు చేయమని తమ దగ్గరకు లేఖల కోసం వచ్చేలా విద్యావ్యవస్థలో మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఆ దిశగా మంత్రి లోకేష్ మార్పులు తెస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన విద్యాకిట్లకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందని ఎమ్మెల్యే వాసు చెబుతూ, గతంలో జగనన్న బొమ్మలు ఉండేవని, ఇప్పుడు పాలకుల బొమ్మలు కాకుండా రాష్ట్రపతిగా చేసిన ఉపాధ్యాయుడైన డా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతొ ఆయన బొమ్మ వేసి కిట్లు ఇప్పుడు ఇస్తున్నామని అన్నారు. గతంలో యూనిఫారంలు, బ్యాగులు ఏమాత్రం నాణ్యత లేకుండా ఉండేవని, ఇప్పుడు అత్యంత నాణ్యత గల బ్యాగులు, యూనిఫారంలు ఇస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇక ఇప్పటివరకు పాఠశాల స్థాయిలోనే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం ఉంటేనే బాగా చదువుతారని భావించి జూనియర్ కాలేజీల్లో కూడా మధ్యాహ్నం భోజన పథకం మంత్రి లోకేష్ ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. గతంలో జగనన్న గోరుముద్ద వంటి పేర్లతో పథకాలు పెడితే, కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతొ మధ్యాహ్నం భోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే వాసు హర్షద్వానాల మధ్య చెప్పారు. డొక్కా సీతమ్మ ఓపిక ఉన్నంతకాలం ఎవరు ఆకలితో వచ్చిన లేదనకుండా కాదనకుండా కడుపునిండా భోజనం పెట్టి పంపించిన డొక్కా సీతమ్మ దాతృత్వాన్ని గుర్తించి ఆనాటి బ్రిటిషు ప్రభుత్వం ప్రశంసించిందని అటువంటి మహనీయురాలి గురించి విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ పేరు పెట్టినట్లు ఆయన చెబుతూ ఇదీ కూటమి ప్రభుత్వ విశాలమైన ఆలోచనకు నిదర్శనమన్నారు. అలాగే సిటిలోని సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, శ్యామలాంబ స్కూల్, మోరం పూడి స్కూల్స్ లో 8వ తరగతి వరకు మాత్రమే ఉండగా, తల్లిదండ్రుల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్స్ గా మార్చాలని ప్రతిపాదన పంపిన వెంటనే ప్రభుత్వం ఆమోద ముద్ర వేసిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఇక ఇన్నాళ్లు భయపడుతూ వస్తున్న బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ ల పని కూడా పడుతున్నామని, ఇప్పటికే చాలామందిని గుర్తించామని, ఇంకా ఎవరైనా ఉంటె తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు చేపడతామని, భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. ఏవైనా తేడా వస్తే గతంలో ప్రశ్నించడానికి భయపడే పరిస్థితులు ఉండేవని ఇప్పుడు అలాంటిదేమీ ఉండదని, ఏ సమస్య వచ్చినా మీ శాసనసభ్యునిగా నేను ఉన్నానని అలాగే పైన ఒక పక్క ముఖ్యమంత్రి చందరాబు, మరోపక్క డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇంకోపక్క మంత్రి లోకేష్ కూడా ప్రజల కోసమే అనుక్షణం ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు.

## వేదుళ్ళమ్మని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నీరుకొండ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వెదుళ్లపల్లి గ్రామదేవత అయిన వేదుళ్ళమ్మను భారతీయ జనతా పార్టీ రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఊరు గ్రామ దేవత అయిన వెదుళ్లమ్మను దర్శించుకోవడం నాకు ఆనందంగా ఉందని అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి పొందాలని రైతులకు మంచి పంటలు పండి అధిక దిగుబడులు రావాలని కోరుకున్నానన్నారు.

## సీతానగరం మండలంలో ఫైబర్ నెట్‌కు అంతరాయం

వినియోగదారులు ఇబ్బంది




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో ఉండేశ్వరపురం పంచాయితీ ఆఫీసుకు వచ్చే ఫైబర్ నెట్ కేబుల్ కనెక్షన్ తెగిపోయి పదిహేను రోజులనుండి కంప్యూటర్ లు పనిచేయడంలేదు. దీనితో వినియోగదారులు,రైతులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనితో సిబ్బంది సొంత ఖర్చులతో నెట్ బ్యాలెన్స్ వేయించుకుని వర్క్ చేస్తున్నారు. అధికారులు స్పందించి ఫైబర్ నెట్ కనెక్షన్ ఇప్పించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై బురదజల్లే కుటిల రాజకీయాలు మానుకోవాలి

**మార్గాని భరత్ చుట్టూ నేర చరిత్ర కలిగినవారే : మజ్జి రాంబాబు, వాసిరెడ్డి బాబి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నేరచరిత్ర కలిగిన వారు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారు మాజీ ఎంపీ మార్గాని భరత్ పక్కన ఉన్నారని టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు ఆరోపించారు. తన రాజకీయ స్వార్థం కోసం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పై భరత్ బురదచల్లు తున్నారని ఆయన మండిపడ్డారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం కూటమి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మజ్జి రాంబాబు మాట్లాడుతూ ఇటీవల రాజమండ్రి సిటీలో మాజీ ఎంపీ, పారాచ్యూట్ లీడర్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం కార్యకర్తలు, నాయకులు లేక వెలవెలబోయి అట్టర్ ఫెయిల్యూర్ అయిందని దీంతో అధిష్టానం దొబ్బులు పెట్టడంతో బుర్ర పనిచేయక భరత్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఎ.కె.సి కళాశాల పక్కన హ్యాపీ స్ట్రీట్ నిర్వహించడం వల్ల స్థానిక ప్రజలు మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నామని చెప్పడంతో ఆ కార్యక్రమాన్నిహ్యాపీ సండే పేరుతో తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోటిలింగాల ఘాట్ వద్దకు మార్చారని తెలిపారు. అక్కడ జరిగిన ప్రోగ్రాంలో వేదిక మీదకు భరత్ పక్కన ఉండే నేరచరిత్ర కలిగిన పీతా రామకృష్ణ ముఖ్య అనుచరులు ముగ్గురు ఎక్కి ప్రోగ్రాంను డిస్ట్రబ్ చేశారని అందుకు సాక్ష్యంగా పీతా రామకృష్ణ అనుచరులు చిందులు వేస్తున్న వీడియోను మజ్జి రాంబాబు మీడియాకు చూపించారు. ఆ ముగ్గురుపై ఒక మర్డర్ కేసులో ఎ1, ఎ2, ఎ3 గా పోలీసులు కేసు నమోదు చేశారని ఆయన చెప్పారు. వారిలో ఎ1 మీద 8పాత కేసులు,ఎ2 మీద 18 కేసులు, ఎ3 మీద 7 కేసులు ఉన్నాయని మజ్జి రాంబాబు పేర్కొన్నారు. వారంతా భరత్ ముఖ్య అనుచరుడిగా, వైసీపీ సిటీ యువజన విభాగం అధ్యక్షుడుగా ఉన్న పీతా రామకృష్ణ గ్యాంగ్ అని ఆయన చెప్పారు. భరత్ ఇప్పటికీ పీతా రామకృష్ణను పక్కన తిప్పుకుంటున్నాడని ఆయన అన్నారు. ఈ పీతా రామకృష్ణ వైసీపీకి చెందిన ఆర్యాపురం సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ గా చేసిన దుంగా మంగను ఫోనులో పొడిచేస్తానని బెదిరించడం, చందా సత్రం చైర్మన్ గా చేసిన రామశర్మను ఫోనులో ఎన్ని తిట్లు తిట్టాడు, ఎంత అసభ్య పదజాలంతో వారిని దూషించాడో అవన్నీ మజ్జి రాంబాబు మీడియాకు వినిపించారు. సొంత వైసీపీకి చెందిన మార్గాని సుశీలను వేధిస్తూ అసభ్య పోస్టులు పెడుతున్న చెల్లుబోయిన కృష్ణను భరత్ వెనకేసుకు వచ్చి అతడిపై కేసు ఉపసంహరించుకోవాలని మార్గాని సుశీలను ఒత్తిడి చేశాడని మజ్జి రాంబాబు చెప్పారు. మార్గాని సుశీల తనకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును ఆశ్రయిస్తే ఏపార్టీకి చెందినప్పటికీ మహిళను రక్షించడానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పోలీసులకు చెప్పి ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆయన తెలిపారు. ఇక హ్యాపీ స్ట్రీట్ లో ఉన్న షాపుల్లో మూడు వైసీపీ వారివేనని,వారిని కూడా భరత్ రోడ్డున పడేస్తున్నాడని ఆయన అన్నారు. ఎకెసి కళాశాల వద్ద భరత్ పెట్టిన కప్పు సాసర్ తొలగించి అక్కడ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. అక్కడి పార్కుకు ఎన్టీఆర్ పేరు పెట్టాలని కౌన్సిల్ తీర్మానం చేసిందని, గాల్లో గెలిచిన భరత్ కు కౌన్సిల్ తీర్మానం గురించి ఏమి తెలుస్తుందని మజ్జి రాంబాబు ఎద్దేవా చేశారు. జనసేన నాయ కుడు జామి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళను మోసం చేసిన పులపర్తి సత్యదేవ్ తొలుత జనసేనలో ఉండవాడని తర్వాత టీడీపీ లో చేరాడని, ఈ సంగతి తెలియడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సత్యదేవ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు అసలు పరిచయంలేదని,15 మందితో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో కలిసి దిగిన ఫోటోలో సత్యదేవ్ ఉన్నాడని వైసీపీ మహిళా నాయకులు అతను ఆదిరెడ్డి వాసు అనుచరుడని చెప్పడం సమంజసం కాదని హితవు పలికారు. వాసిరెడ్డి బాబి మాట్లాడుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్, వైసీపీ మహిళా నాయకులు తమ స్వార్ధ రాజకీయాల కోసం ఒక ఆడ పిల్లను రోడ్డెక్కించారని మండిపడ్డారు. పులపర్తి సత్యదేవ్ తనతో ఉంటాడని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు అతనికి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. నిందవేస్తే తనపై వేయాలని, సత్యదేవ్ తనతో ఉంటాడని ఆయన చెప్పారు. ఆడవారికి ఆడవాళ్ళే శత్రువులని వైసీపీ మహిళా నాయకులు రుజువు చేశారని, అన్యాయం జరిగిన ఆడపిల్లను మీడియా ముందుకు తీసుకు వచ్చి ఆమె భవిష్యత్తుతో ఆటలాడారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను రూ.7 లక్షలు ఇప్పిస్తానని సెంటిమెంట్ కు వెళ్ళినట్లు ఆ అమ్మాయితో భరత్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదివించారని అది వాస్తవం కాదని వాసిరెడ్డి బాబి చెప్పారు. ఆ అమ్మాయి తర్వాత తమ ఇంటికి వచ్చి వైసీపీ వాళ్ళు తన చేత అలా చెప్పించారని బాధపడిందని ఆయన తెలిపారు. అయితే భరత్ వెంట తిరిగే పీతా రామకృష్ణ పులపర్తి సత్యదేవ్ ను ఒక అడ్వర్టైజ్మెంట్ ఆఫీసులో రెండు గంటలు కూర్చోపెట్టి వైసీపీలోచేరి మోరంపూడి సెంటర్ లో వైసీపీ జెండాలు కడితే కేసు మాఫీ చేయిస్తామని చెప్పాడని వాసిరెడ్డి బాబి తెలిపారు. సత్యదేవ్ పోలీసులకు లొంగిపోయి జైలుకు వెళితే ఆ అమ్మాయికి న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.మహిళ జీవితం చిక్కిందిద్దాలికాని అల్లరి పాలు చేయకూడదని ఆయన హితవు పలికారు. నిన్న మీడియా సమావేశం నిర్వహించిన ఆ పదిమంది వైసీపీ మహిళా నాయకులు ఆ పిల్ల జీవితం నిలబెడతారా అని ఆయన నిలదీశారు. భరత్ తనకింద నలుపు పెట్టుకుని ఎదుటి వారిని విమర్శించకూడదని ఆయన అన్నారు. ఇప్పటికీ పీతా రామకృష్ణ భరత్ కు డ్రైవర్ గా ఉన్నాడని ఆయన చెప్పారు. భరత్ ఇకనైనా ఆడపిల్ల జీవితంతో రాజకీయం చేయకు అని వాసిరెడ్డి బాబి హితవు ప పలికారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు బుడ్డిగ రాదా,దాస్యం ప్రసాద్, పోలాకి పరమేష్,షేక్ బషీర్, శనపతి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం హృదయాన్నీ కలచివేసింది

– ప్రమాద మృతులకు మౌనం పాటించి, తీవ్ర సంతాపం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్ ఎయిర్పోర్ట్ సమీపంలో గురువారం నాడు జరిగిన బోయింగ్ 787 ఘోర విమాన ప్రమాదంలో 290 మంది మృతి చెందిన కారణంగా వారికి కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం కె ఎస్ ప్రసాదుల ఆధ్వర్యంలో రాజమహేంద్రి మహిళా కళాశాల విద్యార్థులు కళాశాల ఆవరణలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు.ఈ సందర్భంగా సత్య సౌందర్య మాట్లాడుతూ బోయింగ్ విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి టేక్ ఆఫ్ అయ్యే సమయంలో సాంకేతిక లోపంతో సమీపంలోని జననివాసాలు మరియు మెడికల్ కాలేజీ భవనాలపై కూలిపో వడం చాలా బాధాకరమని ఆ సంఘటనలో విమానంలో ఉన్న ప్రయాణికులతో పాటు మెడికల్ కాలేజీకి సంబంధించిన హాస్టల్లోని 50 మంది మెడికల్ విద్యార్థులు మృతి చెందడం ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసిందని అన్నారు.ప్రిన్సిపాల్ ఎంకేఎస్ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ విమానయాన చరిత్రలో ఇది అతి పెద్ద విషాదకర దుర్ఘటన అని ఈ దుర్ఘటనలో చనిపోయిన వారి ఆత్మల కు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఆదివాసీ నిరుద్యోగులను దగా చేసి కూటమి ప్రభుత్వం



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు జీవో నెంబర్ 3 పునరుర్ధణ చేసి ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేస్తానన్న హామీ ఏమైందని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఒక ప్రకటనలో సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3 పునరుద్ధరించిన తర్వాతే లేదా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేసిన తర్వాతే 2025 జనరల్ డిఎస్సి ప్రకటించాలి. కానీ ఈ కూటమి ప్రభుత్వం ఆదివాసీ నిరుద్యోగులను దగా చేసి షెడ్యూల్డ్ ప్రాంతంలోని సుమారు 4200 టీచర్ పోస్టులు మినహాయించి ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా 2025 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింద న్నారు.ఆదివాసీల ఉద్యమం ఒత్తిడితో కూటమి ప్రభుత్వం స్పందించి తాత్కాలికంగా టీఏసి ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి సుమారు నెల రోజులు కావస్తున్నా నేటికీ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామ కాల చట్టంపై తీర్మానం చేయాలేదన్నారు.ఈ కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో ఒక్క ఆదివాసీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు.ఐటీడీఏ ట్రైకార్ కమిషన్ చైర్మన్ ను నియమించి నప్పటికీ ఈ ఏడాది కాలంలో ఐటీడీఏ ల ద్వారా ఏ ఒక్క ఆదివాసి నిరుద్యోగ యువతకు ట్రైకార్ లోన్లు మంజూరు చేయలేదన్నారు.ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి జనవరి నెల జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. కానీ నేటికీ ఏడాదికాలం కావస్తున్న జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదన్నారు.అలాగే నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్నారు. కానీ ఏ ఒక్కరికి నేటికీ ఏడాది కాలం కావస్తున్న ఒక్క రూపాయి కూడా నిరుద్యోగ భృతి చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు దృష్టిలో పెట్టుకొని టిఏసి ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ తక్షణమే ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం పై తీర్మానం ఆమోదించి, 2025 మెగా డీఎస్సీ నుండి షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీల టీచర్ పోస్టులు మినహాయించి ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్ని వేల కోట్లు మంజూరు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# జూన్ 15న వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన

**వృద్ధుల వేధింపులపై కఠిన చట్టాలు చేయాలి**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై డబ్బు, ఆస్తుల కోసం వృద్ధులపై వేధింపులు పెరుగుతున్నా యని దీని నివారించేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.శుక్రవారం సాయంత్రం స్థానిక సి పి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఇన్నిస్ పేట కార్యాలయం లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వృద్ధుల వేధింపుల నివారణ నివారణ అవగాహన కరపత్రాన్ని విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మారిసెట్టి జితేంద్ర ,సి.పి.రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు చింతా ప్రభాకర్ రెడ్డి, సీపీ రెడ్డి, లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబుతో కలిసి ఆవిష్కరించారు.స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ కరపత్రాన్ని జూన్ 15 అంతర్జాతీయ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కు వారి కుటుంబాలకు అందిస్తామని స్వర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు తెలిపారు. వృద్ధుల సమస్యలపై అవగాహన కల్పించేందుకు గత 27 సంవత్సరాలుగా వృద్ధాశ్రమ నిర్వహణ వృద్ధుల పునరావాస కేంద్రం ద్వారా వృద్ధులను ఆదరిస్తున్నామన్నారు.వృద్ధాప్యంలో ఆనంద జీవనం కోసం అనే పుస్తకం రాసి సి పి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వృద్ధులకు ఉచితంగా అందించమని రాంబాబు తెలిపారు. వృద్ధుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాంబాబు తెలిపారు. జూన్ 15న వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరుపనున్నట్లు తెలిపారు.వృద్ధులు భవితకు తీపి గుర్తులను వారిని సంరక్షించుకోవడం, వారిని వేధింపులకు గురికాకుండా చూడడం అందరి బాధ్యతని జితేంద్ర అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ ప్రతినిధులు హరికృష్ణ, దివ్య,మీరా కుమారి ,తదితరులు పాల్గొన్నారు.

# పెర్ ఫార్మెన్స్‌కి కేరాఫ్‌గా మారిన బ్యూటీ

ఏనికైనా అదృష్టం ఉండాలి. నేను ఎప్పుడో పెట్టి పుట్టినట్లున్నా లేకుంటే పెర్ఫామెన్స్ కి స్కోప్ ఉన్న ప్రతి అవకాశం మా తలుపు తట్టడం ఏంటి అని వావ్ ఫ్యాక్టర్ ఫీల్ అవుతున్నారు మన మహానటి. ఇంతకీ ఇప్పుడు ఏమైంది? మహానటి నట విశ్వరూపం ఎలా ఉంటుందో మనకు పరిచయమే. కానీ నార్త్ ఆడియన్స్ కి పరిచయమైన వాళ్ళకు అయ్యాం. కానీ నార్త్ ఆడియన్స్ కి పరిచయమైన వాళ్ళకు అయ్యాం. కానీ వాళ్లకు త్వరలో రిలీజ్ అయ్యే అక్క సిరిస్ ఇంట్రడ్యూస్ చేస్తుందని అంటున్నారు కీర్తి సురేష్. అక్క వెబ్ సిరీస్ మీద ఆమెకున్న హోప్స్ అలాంటివి. ఇందులో లేడీ గ్యాంగ్ స్టర్ గా అనిపించబోతున్నారన్నది టాక్. ఇప్పటిదాకా చూసిన కీర్తి వేరు ఈ సిరీస్ తర్వాత నా మీద జనం ఏర్పరుచుకునే ఒపీనియన్ వేరు అంటున్నారు. అంత చాలెంజింగ్ గా ఉంటుంది ఈ క్యారెక్టర్. బాడీ లాంగ్వేజ్ కూడా స్పెషల్ గా ట్రై చేశానని చెబుతున్నారు కీర్తి. డిజైన్ చేసిన క్యారెక్టర్ చాలెంజింగ్ గా ఉన్న ప్రతిసారి మేకర్స్ కి ఫస్ట్ ఛాయిస్ గా నేను మాత్రమే గుర్తుకు రావడం నా అదృష్టం. వాళ్ళ నమ్మకాన్ని నిలబెడితే నెక్స్ట్ ఇంకో పదిమంది కొత్త తరహా కథలతో అప్రోచ్ అవుతారనే బాధ్యత ఫీల్ అవుతూ ఉంటానంటారు ఈ బ్యూటీ. సౌత్ నార్త్ అనే తేడా లేకుండా సినిమాలు చేస్తున్నారు మహానటి. భవిష్యత్తులోనూ ఏ ఒక్క భాషకో మీడియం కో పరిమితం కాదనుకుంటున్నది ఈ భామ ఇస్తున్న స్టేట్మెంట్. ఒకప్పుడు అమాయకంగా కనిపించే కీర్తి ఎంత మెచ్యూర్ గా మారిపోయారని నోరెళ్లబడుతున్నారు. ఈ మాటలన్నీ వింటున్న అమ్మడి ఫ్యాన్స్








# ప్రదీప్ రంగనాథన్ బిగ్ ప్లాన్..

## మరో హిట్ గ్యారెంటీనా?

కోలీవుడ్‌లో 'కోమాలి' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన ప్రదీప్ రంగనాథన్ ఎంట్రీలోనే అనూహ్య విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత లవ్‌టుడే చిత్రంతో కథానాయకుడిగా పరిచయమై తనే దర్శకత్వం వహించి సూపర్‌హిట్ కొట్టారు. ఇటీవల డ్రాగన్ చిత్రంలో హీరోగా నటించి సంచలన విజయాన్ని సాధించారు. ఇలా వరుసగా హీరోగా, దర్శకుడిగా విజయాలను అందుకున్న ప్రదీప్ ప్రస్తుతం విఘ్నేశ్‌శివన్ దర్శకత్వంలో ఎల్‌ఐకే చిత్రంతో పాటు కీర్తీవాసన్ దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మిస్తున్న డ్యూడ్ అనే చిత్రంలోనూ నటిస్తున్నారు. ఈ రెండు చిత్రాల షూటింగ్ చివరి దశకు చేరుకుంది. కాగా తాజాగా మరో సారి ఈయన మెగాఫోన్ పట్టడానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. దీన్ని లవ్‌టుడే చిత్రాన్ని నిర్మించి సూపర్‌హిట్ కొట్టిన ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ నిర్మించనుంది. ఇది సైన్స్ ఫిక్షన్ కథాంశంతో తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రానికి ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం మాత్రమే చేస్తారా లేక కథానాయకుడిగానూ నటిస్తారా అనేది తెలియాల్సి ఉంది. దీనికి సంబంధించి పూర్తివివరాలతో కూడిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అకాశం ఉంది.



# కూలీలో నన్ను నేను చూసుకుని షాక్ అయ్యాను

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే 'కుబేర' విడుదలకు సిద్ధం కాగా.. మరోవైపు ఆయన నటించిన 'కూలీ' చిత్రం కూడా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు నాగార్జున. ఒక ఇంటర్వ్యూలో నాగార్జున మాట్లాడుతూ.. దర్శకుడు శేఖర్ కమ్ముల అంటే తనకెంతో అభిమానమని తెలిపారు. తనతో 15 ఏళ్లుగా సినిమా చేయాలని చూస్తున్నాను. 'కుబేర'తో ఆ కల నెరవేరింది. శేఖర్ చిత్రాలు మిగతా సినిమాలకంటే చాలా భిన్నంగా ఉంటాయి. అయితే 'కుబేర' కథతో నా దగ్గరికి వచ్చినప్పుడు నేను షాక్ అయ్యాను. శేఖర్%% నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటున్నావా?' అని అడిగాను. అప్పుడు శేఖర్ అవును అని తెలిపాడు. 'కుబేర' కోసం శేఖర్ ఎంతో రీసెర్చ్ చేశాడు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదో ఒక స్కామ్‌నో లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు. సమాజంలో చూస్తున్న విషయాలనే ఇందులో చెప్పారు. పేద, ధనిక, మధ్యతరగతి కుటుంబాల్లో ఏం జరుగుతుందనే దాన్ని ఇందులో చూపించారు. తాను అనుకున్న కథను చాలా అందంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చాడు" అని నాగార్జున చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో నా పాత్ర కీలకంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నన్ను నేను చూసుకుని షాక్ అయ్యాను. దర్శకుడు లోకేష్ కనగరాజ్ నన్ను కొత్తగా చూపించబోతున్నాడు. ఇది పూర్తిగా మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది అంటూ నాగార్జున వివరించారు.

# త్వరలోనే రెండో పెళ్లి!

## ఏంటి.. నిహారిక సైలెంట్‌గా నిశ్చితార్థం?

మెగా డాటర్ ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. యాంకర్‌గా అదరగొట్టిన నిహారిక ఆ తర్వాత నటిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.కొణిదెల నిహారిక 2015 నుంచి తెలుగు చిత్ర పరిశ్రమలో యాక్టివ్ గా ఉంటోంది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత హ్యాపీ వెడ్డింగ్, సూర్యకాంతం, సైరా నర్సింహా రెడ్డి, డార్లింగ్, వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ అమ్మడు నటించిన ఏ చిత్రం కూడా బ్లాక్ బాస్టర్ హిట్స్ ను అందుకోలేకపోయింది. మరోవైపు పలు వెబ్ సిరీస్ ల్లోనూ నటించినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. డెడ్ పిక్సెల్స్, బెంచ్ లైఫ్ వంటి సిరీస్ ల్లో నటించిన కూడా సక్సెస్ అందుకోలేకపోయింది ఇక నిర్మాతగా తన అదృష్టం పరీక్షించుకునేందుకు సిద్ధమైన ఈ ముద్దుగుమ్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో నిర్మించిన కమిటీ కుర్రాళ్లు చిత్రంతో బ్లాక్ బాస్టర్ హిట్ ను సొంతం చేసుకుంది. రూ.10 కోట్లతో నిర్మించిన ఈ చిత్రానికి రూ.25 కోట్ల గ్రాస్ కలెక్ట్ అయ్యింది. ఇక తెలుగులో మనోజ్ నటిస్తోన్న "వాట్ ది ఫిష్" అనే సినిమాలో నిహారిక హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ సినిమా అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా నిహారికకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. నిహారిక సీక్రెట్‌గా నిశ్చితార్థం చేసుకుందని, త్వరలోనే రెండో పెళ్లి చేసుకోనుందంటూ ప్రచారం ఊపందుకుంది. నిహారిక కొణిదెల తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసిన ఒక ఫొటో ప్రస్తుతం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఫొటో చూస్తుంటే ఏదో శుభకార్యం, పూజ లేదా నిశ్చితార్థం వంటి వేడుకకు సంబంధించినదిగా కనిపిస్తోంది.ఈ ఫొటోలో నిహారిక పట్టుచీర ధరించి సంప్రదాయబద్ధంగా కనిపించారు. ఆ ఫొటో చూస్తే నిహారిక నిశ్చితార్థం చేసుకున్నదనే చర్చ నడుస్తోంది. పూర్తి ఫొటో పోస్టు చేయకుండా కేవలం చేయి.. పూలు కనిపించేలా షేర్ చేసి నెటిజన్ల మెదడుకు పదును పెట్టింది. అది కచ్చితంగా నిశ్చితార్థం ఫొటో అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలానే నిహారిక నిశ్చితార్థం న్యూస్ కూడా వైరల్‌గా మారింది.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com